నేటి దినపత్రిక
సూర్య
సోమవారం 22 జనవరి 2024 పేజీలు 12
ప్రకాశం బాపట్ల





# చుక్క నీరివ్వలేని దద్దమ్మ ప్రభుత్వం

**వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం - వైసీపీ ప్రభుత్వం వచ్చాక బాదుడే బాదుడు**

**కారంచేడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి**

**ఏలూరి ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన**



కారంచేడు, మేజర్‌న్యూస్: చుక్క నీరు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా పని చేస్తుందని, ఈ అరాచక అసమర్థ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు అన్నారు. కారంచేడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన ప్రసంగించారు. తొలుత తెదేపా కార్యాలయాన్ని, ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రారంభించిన ఆయన తెలుగుదేశం పార్టీ జెండా ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ ఈ అరాచక ప్రభుత్వానికి కాలంచెల్లిపోయే రోజులు దగ్గరపడ్డాయని మండిపడ్డారు. రైతులకు చుక్కనీరు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం జగన్ ప్రభుత్వమని మండిపడ్డారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ఏ ఒక్క రైతుని ప్రభుత్వం ఆదుకోలేదన్నారు. అధికార పార్టీ నేతలు ఇసుక, మైనింగ్‌లతో కోట్లకు పడగలేత్తుతున్నారని ఆరోపించారు. సైకో జగన్ పాలనకు కాలం చెల్లించిందన్నారు. అక్రమ మార్గాన అధికారంలోకి వచ్చేందుకు సిఎం జగన్ నానా

మిగతా 3లో

# జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

**చంద్రబాబు పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం**

**తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైసీపిని ఇంటికి సాగనంపితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఆదివారం ప్రకటన ద్వారా పలు విషయాలు మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఐదేళ్లలో ఆదాయం పెరగలేదు. ఉద్యోగాలు రాలేదు, నిత్యావసర సరుకులపై అధిక రెట్లు (బాదుడే బాదుడు) విధించాడు. సంక్రాంతి కానుక, క్రిస్ మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా ఏమయ్యాయి అని ప్రశ్నించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు నాణ్యమైన మద్యం సరఫరా చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాసిరకం మద్యం తీసుకొచ్చి మందుబాబులను మోసం చేశారు. జగన్ ప్రభుత్వంలో ఆర్టీసీ ఛార్జీలు పెంచారు, కరెంట్ ఛార్జీలు పెంచారు, చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచారు. టీడీపీ ఐదేళ్లపాటు పైసా కూడా కరెంట్ ఛార్జీలు పెంచలేదు. కానీ వై.సి.పి ప్రభుత్వం వివిధ పేర్లు పెట్టి కరెంట్ ఛార్జీలు పెంచారు. 200 యూనిట్లలోపు కరెంట్ ఉచితం అన్నారు కానీ ఇవ్వలేదు. టీడీపీ వస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం, 80 రోజులపాటు రాష్ట్ర భవిష్యత్తు కోసం యువత పనిచేయాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీరు అందిస్తాం, సంపద సృష్టించే మార్గం చూపించే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని తెలియజేసారు. 3 రాజధానుల పేరుతో 3 ముక్క లాట ఆడుతున్నారు. రాష్ట్రంలో ఇసుక, మట్టి దోపిడీ చేస్తున్నారు. వైసీపీ పాలనలో గ్రానైట్స్ పరిశ్రమ యజమానులు కుప్పం కట్టాల్సిందేనని, తెలుగుదేశం పార్టీ అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఇస్తే, వైఎస్సార్సీపీ మాత్రం గంజాయిని ప్రోత్సహిస్తోందని తెలియజేశారు. బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రజలకు సామాజిక న్యాయం చేశానని జగన్ చెప్పున్నారు. జీఓ నంబర్ 3ని ఎందుకు రద్దు చేశారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. జీఓ నెం. 3ని మళ్లీ ప్రవేశపెట్టి ఉద్యోగాలు ఇచ్చే బాధ్యతను టీడీపీ తీసుకుంటుందని, అవసరమైతే కోర్టుల్లో పోరాడైనా అమలు చేసే బాధ్యతను టీడీపీ తీసుకుంటుందని తెలియజేసారు. గిరిజన సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన 16 పథకాలను జగన్ రెడ్డి నిలిపివేశారు. పోలవరం

మిగతా 3లో

# బీసీ ద్రోహి సీఎం జగన్‌రెడ్డి

**జగన్ రెడ్డి పాలనలో బీసీ సోదరులకు వెన్నుపోటు**

**'జయహొ బీసీ'లో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల**





గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న జగన్‌రెడ్డి బీసీ సోదరుల సంక్షేమానికి అడ్డుకట్ట వేసి, వెన్నుపోటు పొడిచాడని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ధ్వజ మెత్తారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో చేపట్టిన 'జయహొ బీసీ'లో భాగంగా గిద్దలూరు మండలం, కృష్ణంశెట్టిపల్లె గ్రామంలో బీసీ సోదరులతో ఏర్పాటు చేసిన బహిరంగా సభలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ నాడు బీసీ సోదరుల ఓట్లు దండుకోవటానికి అబద్దపు హామీలను ఇచ్చారని ఆరోపించారు. బీసీలంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు మాకు బ్యాక్ బోన్ అని ప్రగల్బాలు పలికిన జగన్ రెడ్డి బీసీ సోదరుల నడ్డి విరిచాడని, పేరుకు ఉత్తుత్తి బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి నామమాత్రంగా బీసీ సోదరులను చైర్మన్లుగా నియమించాడని, వారికి గాని, కార్పొరేషన్ల ద్వారా బీసీ సోదరులకు ఒక్క రూపాయి కూడా రుణాలు అందించలేదన్నారు. సొంత సామాజిక వర్గాలకు చెందిన అగ్రవర్ణాల నాయకులను మాత్రం సలహాదారులుగా నియమించుకొని

మిగతా 3లో

# ఆరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేద్దాం

**బాపట్ల నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ**



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ నిర్వహించిన పత్రికా సమావేశంలో రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు బంగారు బాట పట్టడం తెదేపాతోనే సాధ్యం అవుతుందని అన్నారు. నాటి వైయస్సార్సీపి ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ చీకటి చట్టాల అమలుతో అంధకారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితుల్ని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో వైకాపా ప్రభుత్వం వచ్చిన ఐదేళ్లలో ఆదాయం పెరగలేదు, ఉద్యోగాలు రాలేదు. మాయమాటలతో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బాదుడే బాదుడు అంటూ ప్రజలను పిండేస్తున్నారు. చెత్త మీద పన్ను వేసి చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో మిగిలిపోయారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఏనాడు కూడా కరెంటు చార్జీలు పెంచలేదని అన్నారు. 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. ఆర్టీసీ బస్సు చార్జీలు, కరెంటు చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలను పెంచి ప్రజలను కూని చేస్తున్నారన్నారు. చంద్రన్న హయాంలో ఉన్న సంక్రాంతి కానుక క్రిస్మస్ గిఫ్ట్ రంజాన్ తోఫా ఏమయ్యాయని ప్రశ్నించారు. పంట కాలువలలో నీరు బదులుగా రైతుల కన్నీరు పారుతుందన్నారు. నీరు లేక పంట పండక ఇతర గ్రామాలకు వలసలు వెళ్లి బతకాల్సి వస్తుంది. కబ్జా చేసిన వారికే న్యాయం చేసే ఈ ప్రభుత్వంలో భూ రక్షణ చట్టం అమల్లోకి వస్తే మన భూములన్ని కూడా గోవిందా-గోవిందా అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత భూ రక్షణ చట్టాన్ని రద్దు చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వంలో నష్టపోయింది బడుగు బలహీన వర్గాలే, నా ఎస్టీలు, నా ఎస్సీ లు, నా బీసీలు, నా మైనారిటీలు అంటూ నమ్మబలికి అధికారంలోకి రాగానే దళితులపైనే దాడులు చేస్తున్న అరాచక ప్రభుత్వం అని దుయ్యబట్టారు. వైసిపి నేతల దాడులతో ఎంతోమంది ఎస్సీలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 29 మంది దళిత ఎమ్మెల్యేలను బదిలీ చేశారు. తన చెల్లికే న్యాయం చేయలేని వాడు రాష్ట్ర ప్రజలకు ఇంకేం న్యాయం చేస్తాడు. విలువలు లేని వ్యక్తులు రాజకీయాలకు అనర్హులు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారు. మూడు రాజధానులన్న ముచ్చటే కానీ ఒక్క ఇటుక అయినా పేర్చింది లేదు. రాబోయే కాలంలో

మిగతా 3లో

# తప్పుడు రాతల పత్రిక సాక్షి: బడుగు నాగేశ్వరరావు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ కోసం నిజాయితీ గా పని చేస్తుంటే సాక్షి పత్రిక లో తప్పుడు రాతలు రాయడం హేయమైన చర్య అన్నారు. బడుగు నాగేశ్వర రావు రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యనిర్వాహ కార్యదర్శి. బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎస్ సి నాయకులతో కలసి బడుగు నాగేశ్వరరావు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు అందరిలాగా అమ్ముడుపోయే నాయకులు కాదు,ఎంతో నీతి నిబద్ధతతో కూడిన నాయకత్వంలో పని చేస్తారు.నేను ఎంతో కాలంగా తెలుగు దేశం పార్టీలో కొనసాగుతూ ఉన్న, నా సేవలను గుర్తించిన మా ప్రియతమ నాయకులు బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ, అధిష్టానం నాకు పార్టీలో అత్యంత కీల కమైన పదవి ఇచ్చారు.రాబోయే ఎన్నిక లలో ఓటమికి బయపడి వైసీపీ నీచపు పురాతలు రాస్తుంది, బాపట్ల లో తెదేపా విజయం ఖాయమని తెలుసుకుని వైసీపీ నేతలు సాక్షి పేపర్ ను అడ్డం పెట్టుకొని సరి కొత్త ఎత్తుకు తేర లేపారు. రాక్షస హిట్లర్ పాలనకు ఏ మాత్రం తగ్గ కుండా విభజించి పాలించు అనే ధోరణి లో వీరు కుటిల ప్రయత్నం చేస్తున్నారు.కానీ తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎల్లపుడు కలిసి కట్టుగానే వుంటారు అని తెలియ జేస్తూ వీరి యొక్క విఫల ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తూ, బాపట్ల నియోజక వర్గం లో వేగేశన నరేంద్ర వర్మ గెలుపే ధేయంగా పని చేస్తాం అని అన్నారు. పిచ్చి రాతలు రాస్తే ఉపేక్షించేది లేదు అని అన్నారు. బాపట్ల దళితుల పంతం వైసీపీ పార్టీ, సాక్షి యాజమాన్యాల అంతం అని గుర్తు ంచుకోమని అని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో తెదేపా నాయకులు తానికొండ దయబాబు, వేమవరపు విజ య్, మందపాటి ఆంధ్రేయ, ఆడే. వంశి, ఐనంపూడి.షాలేం రాజు, పసు మర్తి.యల్లమంద, యెహోను, యేసేబు,రాజు పాల్గొన్నారు.

## లూయిస్ బ్రెయిలీ 215 వ జయంతి వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల మున్సిపల్ హై స్కూల్ నందు లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు విజువల్లి చాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (బాపట్ల బ్రాంచ్) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన వి సి ఈ ఏ రాష్ట్ర అధ్యక్షులు గొర్రెపాటి రవీంద్ర బాబు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అంధులందరూ బ్రెయిలీ లిపి నేర్చుకొని ప్రతి ఒక్కరూ అభివృద్ధి పథంలో నడవాలని తెలియజేశారు.కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల శాఖ కార్యాలయము ఏర్పాటు చేయాలని, అంధులకు బాపట్ల నందు హాస్టల్ ఏర్పాటు చేసినట్లయితే దివ్యాంగులందరికీ ఉపయోగకరంగా ఉంటుందని, లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ప్రభుత్వం తరపున బాపట్ల లోనే జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి సి ఈ ఏ ఏలూరు జిల్లా అధ్యక్షులు జి.వీరభద్రరావు, వై.నరసింహారావు గుంటూరు జిల్లా,ఎం.యానాది రావు బాపట్ల జిల్లా,బి.నట రాజు సహా అధ్యక్షులు,ఏవి.మోహన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి,మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.రాజశ్రీ, దివ్యాంగుల వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు చల్లా రామయ్య, బాపట్ల జిల్లా దివ్యాంగుల జనసేన అధ్యక్షులు గోగన.ఆదిశేషు నలుమూలల నుండి అందులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న పట్టణ న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ప్రవేశపెట్టిన భూమి హక్కుల యాజమాన్య చట్టం జీ. ఓ. నెం.512ను రద్దు పరచాలని గుంటూరు జిల్లా బార్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలలో భాగంగా బాపట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి10వ తేదీ నుండి చేపట్టిన రిలే నిరాహారదీక్షలు 22.1.2024 సోమవారంతో ముగియనున్నాయి.ఈ సందర్భంగా ఆదివారం జరిగిన రిలే నిరాహార దీక్షలో బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ మాట్లాడుతూ గుంటూరు జిల్లా బార్ ఫెడరేషన్ పిలుపు మేరకు జనవరి 10వ తేదీ నుండి బాపట్ల లోని న్యాయవాదులు అందరం పాల్గొని రిలే నిరాహారదీక్షలు చేశామని, భూమి హక్కుల యాజమాన్య చట్టం జీ. ఓ. నెం. 512ను రద్దు పరచాలని ప్రభుత్వం పై మరింత ఒత్తిడి తెచ్చేందుకు భూమి హక్కుల యాజ మాన్య చట్టం. తో ఇబ్బందులపై సామాన్య ప్రజలకు మరింత అవగాహన పెంపొందించేందుకు మా పోరాటాన్ని గ్రామ స్థాయిలో ఈ నెల 23 నుండి చేపట్టనున్నామని తెలిపారు. 12 వ రోజు ఆదివారం జరిగిన రిలే నిరాహారదీక్షలో న్యాయవాదులు ఊట్ల రామారావు, ఆకిన వెంకట ప్రతాప్, ఎనుముల భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, నందనవనం ప్రసాద్, బండి రామ్మూర్తి, దుద్దుకూరి శ్రీరామమూర్తి, కొసన వీరశేఖర్, అనపర్తి నాగేశ్వరరావు, డి. ఫిలిప్, చొప్పకట్ల ఆంజనేయులు, తోట రామాంజ నేయులు, సి. రవికుమార్, చల్లపల్లి రాజు, మన్సూర్, మహిళా న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొని ప్రజలను తమవంతు చైతన్యపరిచారు.

## టీడీపీ నియోజకవర్గ పొలిటికల్ కన్వీనర్ గా కుమారస్వామి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూషడపు కుమారస్వామికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదివారం తెలుగుదేశం పార్టీ రేపల్లె నియోజకవర్గం పొలిటికల్ కన్వీనర్ గా నియమిస్తూ పార్టీ ఆదేశాలు జారీ చేసింది. నూతనంగా పదవికి నియమితులైన కుమారస్వామికి నియోజకవర్గం లోని టిడిపి నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి, నాకు నియోజకవర్గస్థాయి పదవి రావటానికి కృషి చేసిన రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ కి, పార్టీ పెద్దలకు అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తారని, నియోజకవర్గంలోని నాయకుల అందరినీ కలుపుకొని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ 2024 ఎలక్షన్లో అత్యంత మెజార్టీతో గెలుపొంది విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. కుమార్ స్వామికి పదవి వచ్చిన సందర్భంగా మండలంలోని టిడిపి నాయకులు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దివి రాంబాబు, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షుడు నాగుల పున్నారావు, దివి శ్రీనివాసరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు వీరంకి వెంకట శివ, ఉయ్యూరు శివకృష్ణ, రావూరి అప్పయ్య, దాసరి శ్రీనివాసరావు, కాటూరి శ్రీహరి, మత్తి పవన్ కృష్ణ, పూషడపు రామకృష్ణ, చందనం శ్రీనివాసరావు, ఎడమ సీతారామయ్య, కలవకుంట్ల వెంకటేశ్వరరావు, పూషడపు గోపీలు ఆయనకు అభినందనలు తెలిపారు.

## విశ్వ మానవ సంఘం ఆధ్వర్యంలో 18 వ ట్యూషన్ సెంటర్ ఏర్పాటు



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: విశ్వ మానవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెల్లి కాలనీ బాపట్ల 3వ వార్డు నందు ఏర్పాటు చేసిన 18 వ ట్యూషన్ సెంటర్.

ఈ కార్యక్రమంలో విశ్వ మానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మస్తాన్ రావు మాట్లాడుతూ విజయవాడ లో 7, హైదరాబాద్ లో 5 ఉచిత ట్యూషన్ కేంద్రాలు నడుపుతున్నామని ఈ రోజు 17వ ఉచిత ట్యూషన్ కేంద్రం జమ్ముల పాలెం రోడ్డు కొత్త యానాది కాలనీ లో ప్రారంభిస్తున్నామని తెలియజేశారు.ఈ ఉచిత ట్యూషన్ కేంద్రాల యొక్క ప్రధాన ఉద్దేశం చదువు ఒకటే కాకుండా మోరల్స్, సివిల్ సెన్స్,ఎథిక్స్, హ్యూమానిటీ,డిస్పోన్,పంచువాలిటీ వంటి వాటి గురించి చిన్నతనం నుండి విద్యార్థులకు బోధించాలనె ప్రధాన ఉద్దేశం అని అన్నారు.ప్రతి ఒక్కరూ కూడా మహాత్మ గాంధీ,అంబేడ్కర్,లాల్ బహదూర్ శాస్త్రి, సర్దార్ వల్లభాయ్ పటేల్, టంగుటూరి ప్రకాశం పంతులు,పొట్టి శ్రీరాములు లాంటి వారి జీవిత చరిత్రలు చదవాలని చెప్పారు,అలాగే న్యూటన్, ఐన్స్టీన్ లాంటి మొదలగు శాస్త్ర వేత్తల చరిత్రలు చదవాలని చెప్పారు.మదర్ థెరీసా లాగా మానవత్వం కలిగి ఉండాలని చెప్పారు.పిల్లలందరూ ఉన్నత మైన విలువలతో పెరగాలని చెప్పారు. పెద్దయిన తరువాత మద్యం,గంజాయి, చీట్ల పేక లాంటి చెడు అలవాట్లు అలవాటు చేసుకోవద్దని చేపారు. దుర్మార్గులు, దుష్టులు తో స్నేహం చేయ వద్దని చెపారు. తల్లి తండ్రులను, ఈ దేశాన్ని ప్రేమించాలని చెప్పారు. ట్యూషన్ సెంటర్ల కోఆర్డినేటర్ పులి నిరంజన్ సోషల్ వర్కర్ సభ్యులు తవ్వ సాయి ప్రదీప్, పాస్టర్ బడుగు ప్రబాకర్ రావు,ట్యూషన్ మాస్టర్, గ్రామస్తులు, విద్యార్థిని,విద్యార్థులు,విశ్వ మానవ సంక్షేమ సంఘం సభ్యులు మరియు సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర యువ నాయకులు మాదిగాని తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి లెనిన్ శత వర్ధంతి నివాళి అర్పించిన సీపీఐ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: నూరేళ్ల క్రితం విదేశాల్లో మానవ సమాజాన్ని పట్టిపీడిస్తున్న రాచరికం, వెట్టి చాకిరి, వలస పాలన విధానం, అవిద్య, అంతులేని దోపిడీ, దురాక్రమణ వంటి ఆటవిక పాలన విధానాన్ని అంతం చేయడానికి మార్క్సిజం అనే సిద్ధాంత వెలుగును రష్యాలో ప్రసరింపజేసి మొదటి సోషలిస్ట్ విప్లవ రాజ్య స్థాపకుడైన కామ్రేడ్ వి ఐ లెనిన్ 100వ వర్ధంతి బాపట్ల జిల్లా సిపిఐ పార్టీ ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ మాట్లాడుతూ లెనిన్ నాయకత్వనా రష్యాలో జరిగిన అక్టోబర్ విప్లవం ప్రజా పోరాటాలకు అనుసరింపజేసి శ్రమజీవులు అందర్నీ విప్లవ పందన నడిపించినా, లెనిన్ మరణించి నేటికీ వందేళ్లు గడి చిన నేటికీ లెనిన్ జనం హృదయాలలో మెదులుతూనే ఉన్నాడు. దోపిడీ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడానికి ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదా తగా నిలిచాడు. ఆయన ఆశయాల స్ఫూర్తితో పీడిత ప్రజల ను పోరాటాల వైపు నడిపి హక్కులు సాధించేవరకు సిపిఐ గా ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుడు మామిడి బత్తుల అశోక్, బాపట్ల జిల్లా సిపిఐ పార్టీ మహిళా కన్వీనర్ జెల్ది రత్న కుమారి, కార్మికులు పాల్గొన్నారు.

## బాపట్ల జనసేన పార్టీ నూతన అధికారం ప్రతినిధిగా ఇమ్మడిశెట్టి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం జనసేన పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశంలో బాపట్ల జనసేన పార్టీ నూతన అధికార ప్రతినిధిగా నియమించిన పత్రాన్ని ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ కు అందించిన గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాద వెంకటేశ్వర్లు, బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన శివన్నారాయణ. జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ అధికార ప్రతినిధి ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ మాట్లాడుతూ నాపై పెట్టిన నమ్మకాన్ని నాపైన పెట్టిన బాధ్యతను పూజిస్తాయిలో బాపట్ల నియోజకవర్గంలో పార్టీని బలపరుస్తానని గాదె వెంకటేశ్వర్లు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.బాపట్ల నియోజకవర్గం అధికార ప్రతినిధి పదవి రావడం కొరకు నావెంట ఉండి సహకరించిన బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ కి ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం పాల్గొన్న బాపట్ల జిల్లా జనసేన పార్టీ దివ్యాంగుల అధ్యక్షుడు గోగన ఆదిశేషు, జనసేన నాయకులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలే కోన చారిటబుల్ ట్రస్టు ధ్యేయం: ఎమ్మెల్యే కోన రఘుపతి



బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్:బాపట్ల మండలంలో కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూలపాలెం గ్రామం పరిధిలోని పెన్షన్ దారులకు దుప్పట్లు వితరణ చేసిన బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ పది మందికి మంచి చేయడం,సేవా కార్యక్రమాలు నిర్వహి ంచడమే కోన చారిటబుల్ ట్రస్టు ధ్యేయమని బాపట్ల ఎమ్మె ల్యే కోన రఘుపతి తెలిపారు. తన తండ్రి దివంగత కోన ప్రభా కరరావు చెప్పిన ప్రతి మాటను తాను అనుసరిస్తున్నట్లు తెలి పారు. ఒకరిని మెప్పించడానికి చేసే ప్రయత్నాలు సఫలం కాక పోవచ్చునని, మనం స్ఫూర్తిగా చేసే ప్రతి పని తప్పక విజ యవంతం అవుతుందన్నారు. కోన చారిటబుల్ ట్రస్టు ద్వారా రెండు దశాబ్దాలకు పైగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన ట్లు తెలిపారు.

# చుక్క నీరివ్వలేని దద్దమ్మ ప్రభుత్వం



**మొదటి పేజీ తరువాయి** అవస్దలు పడుతున్నార, సొంత పార్టి నేతలే జగన్ ను నమ్మె స్దీతిలో లేరని ఎద్దేవాచేశారు.టీడీపీ జనసేన పొత్తుతో ఉమ్మడిగా పోరాడదాం.. అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వం ఇంటికెళ్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ఐదేళ్లలో ఆదాయం పెరగలేదని, ఉద్యోగాలు రాలేదని వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రజలపై పన్నుల రూపంలో బాదుడే బాదుడు అన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక సంక్రాంతి కానుక, క్రిస్ మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా ఏమయ్యాయని ప్రశ్నించారు.

తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు నాణ్యమైన మద్యం సరఫరా చేశాం, వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాసిరకం మద్యం వచ్చిందని జగన్ మందుబాబులను కూడా మోసం చేశారన్నారు. మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతానని జగన్ చెప్పారని ఈ ప్రభుత్వంలో ఆర్టీసీ ఛార్జీలు పెంచారని.. కరెంట్ ఛార్జీలు పెంచారని చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్య మంత్రిగా జగన్ చరిత్రలో నిలిచారన్నారు.టీడీపీ ఐదేళ్లపాటు పైసా కూడా కరెంట్ ఛార్జీలు పెంచలేదని , వైసిపి ప్రభుత్వం వివిధ పేర్లు పెట్టి కరెంట్ ఛార్జీలు పెంచారని, 200 యూనిట్లలోపు కరెంట్ ఉచితం అన్నారు కానీ ఇవ్వలేదని పేర్కొన్నారు. పంట కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని వ్యక్తం చేశారు. ఉపాధి కోసం బయట ఊళ్లకు వెళ్లి బతకాల్సి వస్తుందని,వైసీపీ పాలనలో నష్టపోయింది.. బడుగు, బలహీనవర్గాలే వైసీపీ నేతల వేధింపులతో ఎస్సీలు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. 29 మంది దళిత ఎమ్మెల్యేలను బదిలీ చేశారన్నారు. కబ్జా చేసినవారికే న్యాయం చేసే ప్రభుత్వం ఇది, భూరక్షణ చట్టం అమల్లోకి వస్తే మీ భూములు గోవిందా.. గోవిందా అన్నారు.3 రాజధానుల పేరుతో 3ముక్కలాట ఆడుతున్నారని పేర్కొన్నారు.

**ఏలూరికి ఘన స్వాగతం**

కారంచేడు గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే ఏలూరికి ప్రజలు అడుగున ఘన స్వాగతం పలికారు. తొలుత కారంచేడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరిని నాయకులు కార్యకర్తలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గార్లగడ్డ అక్కయ్య చౌదరితో భేటీ అయ్యారు. కొద్దిసేపు అక్కడ నాయకులు కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏలూరి అభిమానులు ఆయనతో ఫోటోలు దిగారు.

**ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన**

కారంచేడు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ నోవా అగ్రి గ్రూప్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచితంగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, ఎమ్మెల్యే ఏలూరి ఏలూరి నాగేశ్వర రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళలు వృద్ధులకు వేరువేరుగా ఓపీని ఏర్పాటు చేసి, ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ షుగర్ రక్త పరీక్షలు అనంతరం కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

**మొదటి పేజీ తరువాయి** ముంపునకు గురైన 7 మండలాలకు టీడీపీ ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసి అన్ని విధాలా ఆదుకునే బాధ్యత తీసుకుంటుందని తెలియజేసారు. టీడీపీ పోలవరం 75 శాతం పూర్తి చేస్తే, జగన్ రెడ్డి ప్రాజెక్టును నాశనం చేశారు. తల్లికి వందనం ద్వారా టీడీపీ, జనసేన ప్రభుత్వం కుటుంబంలోని పాఠశాలకు పంపుతున్న ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15,000 ఇస్తుందని, దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని తెలియజేశారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేంత వరకు యువగళం నిధి కింద నెలకు రూ.3 వేలు ఇచ్చే బాధ్యత టీడీపీ తీసుకుంటుందని కొనియాడారు. రక్షిత నీటి పథకం ద్వారా శుద్ధి చేసిన కుళాయి నీటిని అమలు చేస్తామని, పేదలను సంపన్నులను చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని తెలియజేశారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను పరిష్కరిస్తామని తెలియజేశారు. పోలవరం పూర్తి చేసుంటే జిల్లాకు సాగునీరు అందేదని, టీడీపీ పాలనలో ఆక్వారంగం దేశంలోనే అగ్రస్థానంలో ఉండేది. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆక్వా రైతులు మునిగిపోయారని తెలియజేసారు. వై.సి.పి అధికారంలోకి రాక ముందు బీసీలకు ఏటా రూ 15 వేల కోట్లు ఖర్చు చేస్తాం అని, అధికారంలోకి వచ్చాక బీసీలకు రూపాయి ఖర్చు పెట్టారా అని ప్రశ్నించారు.

## ఆరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేద్దాం

**మొదటి పేజీ తరువాయి** తల్లికి వందనం ద్వారా టీడీపీ, జనసేన ప్రభుత్వం కుటుంబంలోని పాఠశాలకు పంపుతున్న ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15,000 ఇస్తుంది. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేంత వరకు యువగళం నిధి కింద నెలకు రూ.3 వేలు ఇచ్చే బాధ్యత తీసుకుంటుంది. రక్షిత నీటి పథకం ద్వారా శుద్ధి చేసిన కుళాయి నీటిని అమలు చేస్తాం. పేదలను సంపన్నులను చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను పరిష్కరిస్తామని తెలియజేశారు.

## ఘనంగా మస్తాన్ ఆవులియ గంధ మహోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని ట్రంకు రోడ్డులో గల హజరత్ గోరే మస్తాన్ ఆవు లియా 45వ ఉరుసు గంధ మహోత్సవం ఘనంగా జరిగింది. గోపాల్ నగరం ఒకటవ లైన్‌లో దివంగత పూరిమిట్ల కృష్ణ స్వగృహము నుంచి ఫకీర్లు జల్సా నవరంగ్ మేళ వాయిద్యాలతో సాము ప్రదర్శనలు, విద్యుత్ దీపాల అలంకరణలో ప్రత్యేక వాహనం పైన అమర్చిన పల్లకీలతో హజరత్ సయ్యద్ గోరే మస్తాన్ గంధ మహోత్సవం ఊరేగింపుగా మస్తాన్ దర్గా వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో అఖండ దీపారాధన, మిలా దే షరీఫ్ ఘనంగా జరిగింది. ఈ ఉరుసు మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మస్తాన్ దర్గాకు తమ ముడుపులు చెల్లించుకున్నారు. కార్యక్రమం నిర్వహణ నిర్వాహకులు హజరత్ బాబా పర్యవేక్షణలో జరిగింది. అనంతరం పకీర్ల పాటలతో మస్తాన్ దర్గా ఉరుసు మహోత్సవం వైభవంగా జరిగింది.

## సి.పి.యం నాయకులకు నోటీసులు



దర్శి, మేజర్‌న్యూస్: అంగ న్వాడీలు జీతాలు పెంచాలని, తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని గత 41రోజులు నుండి దీక్షలు ధర్నాలు చేస్తున్నారు. ఈ ధర్నాకు సి.పి.యం, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయా లు సోమవారం విజయవాడలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు అనుమతి లేదని, ధర్నాకు వెళితే అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసు కుంటామని సిపియం నాయకులు తాండవ రంగా రావు, సందు వెంకటేశ్వర్లుకు దర్శి ఎ.ఎస్.ఐ రాంబాబు ఆదివారం నోటీసులు అందచేశారు. అదే విధంగా ముండ్లమూరు మండలంకు చెందిన వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులుకి ముండ్లమూరు ఎ.ఎస్.ఐ వెంకటేశ్వరరావు నోటీసులు అందచేశారు. తమ న్యాయ మైన డిమాండ్లు కోసం అంగన్వాడీలు శాంతి యుతంగా ధర్నాలు చేస్తుంటే సియం జగన్ పోలీసులును అడ్డు పెట్టుకొని నోటీసులు ఇవ్వడం దారుణమాని అన్నారు. ఈ ప్రభుత్వానికి త్వరలోనే గుణపాఠం చెబుతారని సి.పి.యం నాయకులు అన్నారు.

## మార్క్సిజమే దిక్సూచి...

### చర్చావేదికలో సామాజిక అర్థశాస్త్ర సైద్యంతక విశ్లేషకులు పాపారావు

### ఘనంగా లెనిన్ 100వ వర్ధంతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మార్క్సిజమే సకల మానవాళికి దిక్సూచి అని ప్రముఖసామాజిక, అర్థశాస్త్ర, సైదాంతిక విశ్లేషకులు డి పాపారావు అన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సైంటిఫిక్ సోషలిస్ట్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో లెనిన్ 100వ వర్ధంతి పురస్కరించుకొని మార్క్సిజమ్ సకల మానవాళికి దిక్సూచి కాబోతుందా అనే అంశం పై సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సదస్సుకు కమ్యూనిజం పత్రిక ఎడిటర్ ఎంసీ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. సదస్సులకు వక్తగా హాజరైన డి పాపారావు ఈ సందర్భంగా మాట్లాడితూ 107 సంవత్సరాల క్రితం మానవ సమాజాన్ని పట్టిపీడిస్తున్న రాచకకం, వెట్టి చాకిరి, వలస పాలన విధానం, అవిద్య, అంతులేని దోపిడీ, దురాక్రమణ వంటి ఆటవిక పాలన విధానాన్ని అంతం చేయడానికి మార్క్సిజం అనే సిద్ధాంత వెలుగులో లెనిన్ సారధ్యంలో రష్యాలో మొట్టమొదటి సోషలిస్టు విప్లవ రాజ్యం ఏర్పడిందన్నారు. పెట్టుబడి దారి సమాజంలో ప్రజల, కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతూనే ఉంటుందన్నారు. సంపద కొద్దిమంది చేతుల్లో కుప్పలుగా చేరుతుందన్నారు. ప్రజలునిత్యం ఉపాధి కోసం, తిండి కూడు గుడ్డ కోసం అల్లాడుతూనే ఉంటారన్నారు. ప్రభుత్వాలు కూడా పెట్టుబడి దారుల పక్షాన నిలిచి వారికి ఊడిగం చేస్తూనే ఉంటాయన్నారు. పెట్టుబడిదారి సమాజం ఉన్నంతకాలం నిరుద్యోగం రాజ్యమేలుతూనే ఉంటుందన్నారు. యాంత్రికరణ పేరుతో కార్మికుల సంఖ్య పరిశ్రమలలో గణనీయంగా తగ్గిస్తూనే ఉంటారన్నారు. కార్మికులు మరింత బానిసలుగా మారతారన్నారు. కార్మిక హక్కులు హరించి వేస్తాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లోకార్మిక వర్గానికి, శ్రామిక వర్గానికి, ప్రజలకు మార్క్సిజం దిక్సూచిగా నిలుస్తుంది అన్నారు. కార్యక్రమానికి ముందుగా లెనిన్ 100వ వర్ధంతిని నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు లేని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, ఒంగోలు నగర కార్యదర్శి పివి ఆర్ చౌదరి, సైంటిఫిక్ సోషలిస్ట్ స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎం. వెంకయ్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్‌డి సర్దార్, సిపిఐ కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ.రారెడ్డి, కొండేపి మండల సిపిఐ కార్యదర్శి లక్ష్మి, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎం విజయ, పిడిపిఎఫ్ బ్యాంక్ చైర్మన్, న్యాయవాది పోతినేని వెంకటేశ్వర్లు లెనిన్‌కు నివాళులర్పించారు.

## బీసీ ద్రోహి సీఎం జగన్‌రెడ్డి

**మొదటి పేజీ తరువాయి** లక్షలు, లక్షలు ప్రజాధనాన్ని దోచి పెడుతున్నారని, బీసీల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు తెలుగుదేశం హయాంలో బీసిల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టటం జరిగిందని, బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు, బీసీ విద్యార్థులకు విదేశీ విద్య, చేతివృత్తుల వారికీ ఆర్థిక సహాయం, పనిముట్ల అందచేత, మండల కేంద్రాల్లో బీసీ భవనాలు, బీసీ ఆడబిడ్డలకు వివాహ సమయంలో ఆర్థిక సహకారం, వంటి పథకాలను ప్రవేశపెట్టి బీసిలకు అండగా నిలిచింది తెలుగుదేశం అని, బీసిలకు సంక్షేమం అందాలంటే చంద్రబాబు గారితోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో బీసీ సోదరులంతా టీడీపీ జనసేనలకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, స్థానిక బీసీ నాయకులు మాజీ సర్పంచ్ బొడ్డు రంగారావు, మాజీ జడ్పీటీసీ మచ్చా వెంకటేశ్వర్లు, భూపని తిరుమలయ్య, పీక్కిలి నాగరాజు, మండ్ల నాగేశ్వర రావు, సోద్దల వెంకటరత్నం, ఓదెల వెంకటేశ్వర్లు, జడల పాండురంగయ్య, వెంకటయ్య, బొడ్డు రంగసాయి, చల్లా తిరుపతి, సోమిరెడ్డి భూపాల్ రెడ్డి, పగడాల శ్రీనివాసులు, జడల రవితేజ, భూపని కేశవులు, మండ్ల సుబ్బారావు, కాణాల వెంకట వెంకట రమణ, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, కౌన్సిలర్లు బిల్లా రమేష్ యాదవ్, బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, టీడీపీ సర్పంచులు పసుపుల మల్లీశ్వరయ్య యాదవ్, పందన బోయిన భూపాల్, కడియం శేషగిరి, మాజీ సర్పంచులు ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్, కొండయ్య, జయహో బీసీ కాంపేయినింగ్ లీడర్స్ నల్లబోతుల రమాదేవి, దూదేకుల దస్తగిరి, మరియు బీసి నాయకులు నంది శ్రీను, కూసుమాల మహానంది యాదవ్, పందిళ్ళపల్లి శ్రీనివాసులు, బోయిలపల్లి కిషోర్, పాముల వెంకట రమణ, సుండీ వెంకట రమణ, షేక్ అహ్మద్ బాషా, బాబాయి, జి.ఎం. వలి, చిలకల రమణ, మోపూరి పుల్లయ్య, గుమ్మళ్ల రమణ, చెన్నయ్య, జానీ, మరియు బీసీ నాయకులు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు శ్రీపతి ప్రకాశం అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలుగా నూతన బాధ్యతలు చేపట్టిన వైయస్ షర్మిలకు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం అభినందనలు తెలియజేశారు. ఆంధ్ర రత్న భవన్‌లో వైయస్ షర్మిలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ ఏపీలో కాంగ్రెస్ శకం ఆరంభమైందని, ప్రకాశం జిల్లాలో కూడా కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదగబోతుందని శ్రీపతి ఆశ భావం వ్యక్తం చేశారు.

## ఘనంగా సీతారాముల శోభాయాత్ర



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అయోధ్యలో ఈ నెల 22 న శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట నేపథ్యంలో పిట్టలవానిపాలెం మండలం లోని ఖాజీపాలెం శ్రీ కోదండరామస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శోభాయాత్ర కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెంకు చేరుకొంది.గ్రామ ప్రజలు శోభాయాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు అనంత శ్రీరామ్ గారు పాలకమండలి దెందుకూరి సీతారామరాజు గారు దెందుకూరి ధనుంజయ రాజు గారు మంతెన సత్యనారాయణ రాజు ,దెందుకూరి సత్యనారాయణ , కిట్టు గాంధీ రెడ్డి , మాడసాని బాలాజీ మండల వ్యాప్తంగా ప్రజానీకం అందరు పాల్గొన్నారు.

## టౌన్ మైనారిటీ సెల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మీరావలి, మస్తాన్‌వలి





ఇంకొల్లు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఇం కొల్లు టౌన్ తెలుగుదే శం పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులుగా ఇంకొల్లుకు చెందిన షేక్ మీరావలి, షేక్ మస్తాన్ వలిలు నియమితు లయ్యారు. ఈ మేరకు నూతన కమిటీని తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆమోదిం చారని ఇంకొల్లు మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమం తరావు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉపాధ్యక్షులుగా ఇంకొల్లుకు చెందిన షేక్ ఖాజావలి, షేక్ సుభాని, కార్యనిర్వాహక కార్యదర్శులుగా సయ్యద్ సైదా పీరా, సయ్యద్ అన్వర్, షేక్ మీరావలి, కార్యదర్శు లుగా షేక్ మహమ్మద్ అలీ, షేక్ సూరజ్, షేక్ సుభాని, కార్యవర్గ సభ్యులుగా షేక్ నూర్ బాషా, షేక్ ఈసుబ్‌లు ఎన్నిక య్యారు. నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు.

## బిసివై పార్టీని ఆదరించండి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: యాదవ రాజకీయ నాయకు లారా ఒకసారి ఆలోచించండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని మోసపోయామని బాధపడుతూ కంటి నీరు పెట్టుకోవడం కాదు పౌరుషంగా బీసీవై పార్టీ నుండి పోటీ చేసి సవాల్ విసరాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్దేశ పూర్వకంగా రాజకీయంగా యాదవులను దగా చేసిందని రాష్ట్రంలో జంగా కృష్ణమూర్తి పార్థసారథి బుర్ర మధుసూదన్‌లను రాజకీయంగా దెబ్బ కొట్టిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అలాంటి పార్టీకి రానున్న రోజుల్లో బీసీవై పార్టీ తరపున పోటీ చేసి చావు దెబ్బ కొట్టాలన్నారు. కావాలని ఒకపక్క బీసీలను కనిపిస్తున్నట్లు మోసం చేసిన గుర్తించకుండా ఆత్మగౌరవం లేకుండా కొందరు బీసీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు బాధాకరం అన్నారు. 56 బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండా అవమాన పరిచిన నిమ్మకు నీరు ఎక్కినట్లుగా నిన్నటి వరకు పైనాయకులు వైయస్సార్ పార్టీకి వత్తాసు పలికారు. ఈనాడు మీ పరిస్థితి ఏమిటని శ్రీనివాసులు ప్రశ్నించారు. రాజకీయంగా పోటీ చేసి ఎదగాలి అనుకుంటున్నటు వంటి బీసీ నాయకులు బీసీవై పార్టీ తరపున పోటీ చేసి ఆత్మగౌరవంగా బ్రతకాలని విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లో 175 నియోజకవర్గాల నుండి బీసీవై పార్టీ పోటీ చేస్తున్న సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు, అగ్రకులంలో ఉన్నటువంటి అభ్యుదయ వాదులకు బీసీవై పార్టీ అధినాయకుడు రామచంద్ర యాదవ్ అవకాశం కల్పిస్తున్న సందర్భంగా ఆ పార్టీ నుంచి పోటీ చేసి ఆత్మగౌరవంగా జీవించమని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పంతం నెగ్గించుకున్న దద్దాల

- ఊహించినట్లే కనిగిరి వైసిపి అభ్యర్థి స్థానంలో మరొకరికి అవకాశం ఇస్తూ గ్రీన్ సిగ్నల్
- అందరూ ఊహించినట్లు కొత్త అభ్యర్థిగా దద్దాల నారాయణ యాదవ్
- సిట్టింగ్ ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్‌కు మొండిచేయి

పామూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల నేపథ్యంలో వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మార్పులు, చేర్పులు ఆ పార్టీలో కలకలం రేపుతున్నాయి. కనిగిరి నియోజకవర్గం స్థానానికి హనుమంతునిపాడు జడ్పిటిసి దద్దాల నారాయణ యాదవ్‌ను ఇన్చార్జిగా ప్రకటించి అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న బుర్ర మధుసూదన్ యాదవ్‌కు మొండిచేయి చూపారు. నియోజకవర్గానికి ఇప్పటివరకు ఎమ్మెల్యేగా ఉన్న నేడు వైసిపి పార్టీ ఇన్చార్జిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల కావడం గమనార్యం. వారిద్దరి మధ్య కోల్డ్ వార్ ప్రారంభం కావడంతో ఎమ్మెల్యే పై వైసిపి



అధిష్టానానికి దద్దాల నేతృత్వంలో ఫిర్యాదు చేశారు. అప్పటినుంచి వారి మధ్య విభేదాలు బగ్గుమంటున్నాయి. తాజాగా ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటనలోనూ దద్దాలపై చేయి సాధించారు.

# ఘనంగా గానాల రామ్మూర్తి విగ్రహావిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: బ్రహ్మశ్రీ గానాల రామ్మూర్తి విగ్రహ ప్రతిష్ట సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి, ఎపి మాగుంట శ్రీనివాసరెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాతలు గానాల రామ్మూర్తి విగ్రహంను అశేష ప్రజల ముందు ఆవిష్కరించారు. తర్వాత సభకు బ్రహ్మశ్రీ వేల్పూరి రామారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా అమృత హాస్పటల్ యండి డా.వల్లభాపురపు కేశవ, మున్సిపల్ కమీషనర్ యం.వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ బేతంశెట్టి శైలజ హరిబాబు, యస్‌యం పవిత్ర, మురళీ కృష్ణ చైర్మన్, ఎపివిబి కార్పొరేషన్, శివకుమార స్వాముల వారుఈశ్వరి దేవి పీఠాధిపతులు బ్రహ్మంగాని మఠం సభకు విచ్చేసి బ్రహ్మశ్రీ గానాల రామ్మూర్తి గురించి ప్రసంగించారు. అనంతరం విశిష్ట అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ సభలో ఆహ్వాన సంఘ సభ్యులు వేల్పూరి రామారావు, చిడిపోతు శివ వెంకట సుబ్రహ్మణ్యం, కానాల వెంకటేశ్వర్లు, రావినూతల నాగేశ్వరరావు, కొండపి శివ వరప్రసాద రావు, పునుగోటి రమేష్, బొగ్గవరపు వెంకటేశ్వరరావు, పత్తిపాటి బాల బ్రహ్మాచారి, పత్తిపాటి వీరబ్రహ్మాచారి, ఫణిదపు బ్రహ్మయ్యాచారి, మోదుకూరి నాగేశ్వరరావు, సుతారం శ్రీనివాసరావు, రావూరి వీరబ్రహ్మానందరావు, కందుకూరి శ్రీనివాసాచార్యులు, ఊటుకూరి వెంకటాచారి, రంగురంగు నాయకులు, చోడవరపు విజయలక్ష్మి, బ్రహ్మశ్రీ గానాల రామ్మూర్తి గురించి ప్రసంగించారు. చివరగా సిహెచ్ సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు.

## ఘనంగా గానాల రామ్మూర్తి జయంతి వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్సీ పండితరావు బహుదూర్ గానాల రామ్మూర్తి జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మార్టూరు అమ్మ ఆశ్రమంలో బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం గానాల రామ్మూర్తి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హార్టికల్చరల్ జాయింట్ డైరెక్టర్ పావులూరి హనుమంతరావు, బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చా అనంతాచారి( బాబు), కొండముది రఘు, మల్లికార్జున, నారాయణ, వంగవోలు బ్రహ్మం, ఉండవల్లి కృష్ణమూర్తి సంఘ నాయకులు పాల్గొన్నారు.

# షర్మిలను కలసిన కృష్ణారెడ్డి



దర్శి, మేజర్‌న్యూస్: కడప విమానాశ్రయంలో షర్మిలని ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి కలిశారు. షర్మిలని ఘనంగా శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కైపు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలోని ప్రస్తుత పరిస్థితులను షర్మిలకి వివరించారు. రైతులు సమస్యల గురించి అలాగే దొనకొండలో గవర్నమెంట్ స్థలం ఉన్నప్పటికీ వైసిపి గవర్నమెంట్ గానీ అలాగే టిడిపి గవర్నమెంట్ గాని పట్టించుకోకుండా అలాగే ఇండస్ట్రియల్ కారిడార్ గురించి మాట్లాడకపోవడం బాధాకరం అని చెప్పినట్లు తెలిపారు. రెండు నెలల క్రితం అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతును ఇప్పటికే నష్టపరిహారం అందించక పోవటం బాధాకరమని షర్మిలకి తెలియజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల వచ్చే సోమవారం నుంచి జిల్లాలు,నియోజకవర్గాలు పర్యటనలో భాగంగా దర్శి నియోజకవర్గం వచ్చినప్పుడు నప్పుడు దొనకొండ గురించి గట్టిగా పోరాడుదాం అని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి షేక్ సైదా, నంద్యాల జిల్లా అధ్యక్షుడు నరసింహ యాదవ్ తదితరులు కలవడం జరిగిందని తెలిపారు.

# గిద్దలూరు వైసీపీ అభ్యర్థి ఆర్‌డి రామకృష్ణ



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజ కవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీలో గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో అనూహ్యంగా గిద్దలూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్‌డి రామకృష్ణ బరిలో ఉన్నారు. ఆయనకి కలిసొచ్చిన అంశం బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. అంతేకాకుండా కాపు సామాజిక వర్గం అండదండలు పుష్కలంగా ఉండడంతో ఆర్‌డి రామకృష్ణకి గిద్దలూరు నియోజకవర్గంలో గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఆయన గతంలో ఉన్న తమైన పదవుల్లో ఉన్న సమయంలో గిద్దలూరు ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో సమస్యలను పరిష్కరించారు. గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ప్రస్తుతం గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా విధులు నిర్వహి స్తున్నారు. ఆయనకు గిద్దలూరు నియోజకవ ర్గంలో ఎంతో ప్రజా ఆదరణ కలిగిన వ్యక్తిగా గుర్తింపు ఉంది. ప్రస్తుతం గిద్దలూరు నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులు దృష్ట్యా రామకృష్ణకి వైసీపీ టికెట్ కేటాయిస్తే విజయం నల్లేరు మీద నడక అని గిద్దలూరు నియోజకవర్గం ప్రజలు ఆశిస్తున్నారు. ఆయనకు అన్ని సామాజిక వర్గాలు నిలుస్తాయని గిద్దలూరు ప్రజలు ఆయనకు టికెట్ రావాలని ఆశిస్తున్నారు.

## కులగణన సర్వేకు ప్రజలు సహకరించండి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని 21 గ్రామపంచాయతీలో సచివాలయాల పరిధిలో జరుగుతున్న కుల గణన సర్వేను ఎంపీడీవో తాతపూడి సుకుమార్ ఆదివారం పరిశీలించారు. మండలంలోని రామ గోపాలపురం, రామలింగాపురం, పందువ నాగులవరం, మొగులూరు, ఇమ్మడి చెరువు తదితర గ్రామాల్లో జరుగుతున్న కుల గణన సర్వేను పరిశీలించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక వర్గాల వారీగా సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుండి అందజేయుటకు ఈ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు నోటీసులు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన మద్దిపాడులో ఆదివారం 41వ రోజుకు దీక్షలు చేరుకున్నాయి. చీమకుర్తి మున్సిపాలిటీ కార్మికులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు తమ ఉద్య మం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ నోటీసులు ఇచ్చి భయ భ్రాంతులకు గురిచేస్తుందని, సమ్మెను ఆపేందుకు ప్రభు త్వం ఎన్ని ప్రయత్నాలు చేసిన తిప్పికొడతామని చెప్పారు. ఛలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లేందుకు అనుమతు లేదని అంగన్వాడీలు, సిఐటియు నాయకులకు స్థానిక పోలీ సులు నోటీసులు అందజేశారు. సమ్మెలో సిఐటియు జిల్లా కార్యదర్శి బంక సుబ్బారావు, నాయకులు ఉబ్బ ఆదిలక్ష్మి, అంగన్వాడీలు ధనలక్ష్మి అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## లెనిన్ జీవితం నుండి విప్లవస్ఫూర్తి పొందుదాం



మార్టూరు, మేజర్‌న్యూస్: సీపీఐ (ఎంఎల్) రెడ్ స్టార్ బాపట్ల జిల్లా కార్యదర్శి మేకా ఇర్మియా లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న లిసిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ మహ్మద్ బాషా లెనిన్‌కు ఘనంగా నివాళులర్పించి తర్వాత మాట్లాడుతూ రాజకీయపంథాతో పాటు రాజకీయ జీవితానికి కూడా శ్రామిక వర్గ విప్లవాల్లో చాలా ప్రాధాన్యత ఉందని గుర్తించి, ఆచరించిన వాడు కామ్రేడ్ వి.ఐ.లెనిన్ అన్నారు. కానీ భారత పాలకులు మన రాజ్యాంగం ప్రకారం రాజ్యానికి ఏ మతం అధికార మతం కాదు. ఏ ఒక్క మతానికి ప్రత్యేకంగా అనుకూలంగా ఉండకూడదు. కానీ జనవరి 22వ తేదీన అయోధ్యలో జరుగుతున్న రామ మందిరం మరియు బలరాముని ప్రతిష్టాపనలో, కార్యక్రమం మొత్తం భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో జరగటం, మెజార్టీ మతం పేరుతో కాషాయ ఫాసిస్టు ఎజెండాను అమలు చేయటాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్డబ్ల్యూఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుజాత ఏఐఆర్ఎస్ఓ నాయకులు క్రాంతి సీమ, తస్లీమా పీకేఎం జిల్లా నాయకులు బొల్లాపల్లి బెంజిమెన్, వలి ఖాన్, విజయ్, శ్రీనివాసరావు, పఠాన్ బాబు, వెంకటేశ్వర్లు, నాగూరు, మొహమ్మద్‌లి తదితరులు పాల్గొని లెనిన్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## గ్రంధాలయంలో చదవడం మాకిష్టం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం ఉపగ్రంధపాలకురాలు బొమ్మల కోటేశ్వరి అధ్వర్యంలో చదవటం మా కిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలతో పుస్తక పఠనం, జాతీయ నాయకుల జీవిత చరిత్రలకు సంభందించిన కథలు చదివించడం, కథలు చెప్పించడం జరిగింది. తదుపరి విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పి.పేరయ్య పిల్లలకు పంచతంత్రం కథలు చెప్పారు. ఈ సంధర్భంగా ఉపగ్రంథపాలకురాలు మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా ఎంతో విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చు అని అలాగే పుస్తకాలు చదవటం వలన మానసిక వికాసం కలుగుతుందని, చిన్నారులకు విద్యతో పాటు కొంత సమయం గ్రంథాలయంకు వచ్చి పుస్తకాలు చదివేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన ఉందని,పిల్లలలో పుస్తక పఠనం అలవాటు చేయాలని, పుస్తకాలపైన ఆసక్తి కల్పించాలన్నారు. పిల్లల మానసిక ఆనందం కోసం ఆదివారం రోజు చదవటం మాకిష్టం కార్యక్రమానికి పిల్లలను గ్రంథాలయానికి పంపి సహకరిస్తున్న వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథా లయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, యం.శ్రీనివాసులు, పి.ఇమ్మానుయేలు, యస్.అనిల్, స్మైలీ, పాఠకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర చేనేత కార్మిక సంఘం సభ్యురాలుగా లక్ష్మి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యురాలుగా మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన గొట్టుముక్కల లక్ష్మీ ఎన్నికయ్యారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఈ నెల 20,21తేదీలలో జరిగిన రాష్ట్ర 13వ మహాసభలలో ఆమె ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన వారందరికీ లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు.లక్ష్మీ ఎన్నిక పట్ల పలువురు చేనేత నాయకులు, కార్మికులు అభినందించారు.

# వైసీపీ ప్రభుత్వంలో దళితులకు ఒరిగింది ఏమీ లేదు

- 27 పథకాలు రద్దు కావడం తప్ప
- కనపర్తి సుందరరావు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వంలో దళితులకు ఒరిగింది ఏమీ లేదని రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి, మండల మాజీ వైస్ ఎంపీపీ కనపర్తి సుందర రావు అన్నారు.రాష్ట్ర తెలుగుదేశంపార్టీ పిలుపుమేర ఆదివారం భట్టిప్రోలు గ్రామ పార్టీ కార్యాలయంలో ఎస్సీ, బీసీ,మైనారిటీ నాయకుల సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా సుందరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి నేటి వరకు దళితులపై దాడులు జరిగాయని, 300 మందికి పైగా అసువులు బాశారని తెలిపారు.దళితులకు రావలసిన 27 పథకాలు రద్దు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనన్నారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా మాట్లాడుతూ కరోనా సమయంలో మాస్కులు అడిగిన డాక్టర్ను చిత్రహింసలు పెట్టి,ఆయన మరణానికి కారకులయ్యార న్నారు.వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు,అతని డ్రైవర్ను చంపి మృతునిని,అతని ఇంటికి డోర్ డెలివరీ చేసిన అతని ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయకుండా,మృతుని కుటుంబానికి న్యాయం జరగ కుండా చేసిన ఘనత వైయస్ జగన్మోహన్రెడ్డిదే న న్నారు. ఆడపడుచులపై అఘాయిత్యాలు తారాస్థాయికి చేరాయన్నారు,ఇసుక మాఫియా మట్టి మాఫియా మైనింగ్ మాఫియా రాజ్యమేలుతుందన్నారు. రాష్ట్రంలో ఈ అరాచక పాలన పోవాలం టే వైసీపీని ఇంటికి సాగనంపాల ని,రాష్ట్రంలో రామ రాజ్యం నెలకొల్పాలంటే చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ సారధ్యంలో ప్రభుత్వం ఏర్పాటు కావాలని, తెలుగుదేశం పార్టీకి,జనసేన పార్టీకి సహకరించాలని సాయిబాబా కోరారు. రాష్ట్ర వికలాంగుల సంఘం సెక్రటరీ నీలా జోజి బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో దాడులు,ధమనకాండలు తప్ప అభివృద్ధి శూన్యమైందన్నారు. సంక్షేమం,అభివృద్ధి రెండు జరిగిన నాడు రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్నారు.వేమూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జంగం శ్యాంసన్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన గాడిద తెప్పిపోయిందని,పరిపాలన సామర్ధ్యం లేని వారికి రాష్ట్ర ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వటంతో,రాష్ట్రం 30 సంవత్సరాలు వెనకబడి పోయిందన్నారు.పరిపాలన సజావుగా సాగితే ఎక్కడి మంత్రులను ఎమ్మెల్యేలను మరోచోటకు ట్రాన్స్ఫర్ చేయాల్సిన పని లేదన్నారు.ఇక్కడ పనికిరాని వారు మరోచోట పనికొస్తారని ప్రశ్నించారు.రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని,బటన్ నొక్కడే, అభివృద్ధి అంటే సరిపోదని సామ్సన్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేజెండ్ల సతీష్,వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు,మైనార్టీ సెల్ నాయకులు ఇబ్రహీం బేగ్(బుజ్జి), వేమూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి పోకూరి సురేంద్ర,నాయకులు కనపర్తి రమేష్,బడుగు సాంబశివుడు, రావూరి ప్రసాద్,పూరేటి మాణిక్యరావు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇమ్మడిచెరువు సచివాలయ పరిధిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని ఇమ్మడి చెరువు సచివాలయ పరిధిలోని ఇమ్మడి చెరువు, మోటుపల్లి గ్రామపంచాయతీలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం ఆదివారం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్ పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి



మండల స్థాయి వివిధ శాఖల అధికారులు ప్రజలకు వివరించి డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రజలకు చూపించడం జరిగింది. డ్రోన్ ద్వారా పొలాలకు ముందు ఎలా స్ప్రే చేయాలో ప్రజలకు డెమో రూపంలో చూపించడం జరిగింది. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల క్యాలెండర్స్‌ని ఎంపీడీవో మండల స్థాయి అధికారులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సర్పంచులు, తోకల బాలకృష్ణ, గాలి తిరుపతిరెడ్డి, వాలంటీర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని విజయవాడలో నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్న అంగన్వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ,కృష్ణాజిల్లా కార్యదర్శి గజలక్ష్మి ని బలవంతంగా నిరాహార దీక్ష శిబిరం వద్ద నుండి తీసుకు వెళ్ళడాన్ని నిరసిస్తూ ఆదివారం భట్టిప్రోలు తహసిల్దారు కార్యాలయం వద్ద వెల్లటూరు-బాపట్ల రోడ్డులో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా పి.మనోజ్ కుమార్ మాట్లాడుతూ 41 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు కనీస వేతనం కోసం సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా చర్చలు జరిపి అంగన్వాడీలు పెట్టిన డిమాండ్లలో ఒకటి తప్ప అన్ని పరిష్కరించామని అబద్ధ ప్రచారంచేస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తు,విజయవాడలో అంగన్వాడి రాష్ట్ర నాయకత్వం నిరవధిక నిరాహార దీక్షలు ఐదు రోజుల నుండి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంలో ఎటువంటి చలనంలేదన్నారు.దీక్షలో కూర్చున్న మహిళల వారి ఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యం వహిస్తుఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభలలో మాట్లాడుతూ నా అక్క చెల్లెలు అంటూ మాట్లాడుతుంటారు,ఈరోజు ఆ మాటలు అనే అర్హత ఆయన కోల్పోయారన్నారు.అంగన్వాడీ మహిళలు 41 రోజుల నుండి రోడ్ల మీద కూర్చుని సమ్మె చేస్తుంటే వారి గురించి ఒక్క మాట కూడా మాట్లాడకుండా దున్నపోతు మీద వర్షం కురిసిన చలించని విధంగా ఆయన వ్యవహార శైలి ఉందన్నారు.రాజ్యాంగం కల్పించిన సమ్మె హక్కును ఉపయోగించుకుని ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళన చేస్తుంటే సమ్మెను అణిచివేయడానికి అధికారులను ఉపయోగించి భయపెడుతున్నారని,చివరికి ఉద్యోగం నుండి తొలగిస్తామంటూ ప్రచారం చేస్తున్నారన్నారు.ఇటువంటి తాటాకు చప్పుడుకు అంగన్వాడీలు భయపడరని మనోజ్ తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన నియంత పాలన లాగా ఉందన్నారు. అంగన్వాడీలు,కార్మిక హక్కులను అడగనీయకుండా అణచివేసే విధంగా వ్యవహరిస్తుందని,అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు కనీస వేతనం పెంచుతామని హామీ ఇచ్చేవరకు రాష్ట్ర ప్రభుత్వం తో తాడోపేడో తేల్చుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సూర్యలక్ష్మి, వర్కర్లు హెల్పర్లు చల్లమ్మ,రూప,రాణి, రత్నకుమారి, దివ్య, కాంతమ్మ,పుష్ప,రజిత పర్వీన,కామాక్షి, మమత,అంజలి తదితరులు పాల్గొన్నారు.

# జయహెూ బీసీలో కందుల

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బీసీలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముక - మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి 'జయహెూ బిసి' తర్లుపాడు మండల కార్యక్రమం మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి విచ్చేసి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిందే బడుగు బలహీన వర్గాల కోసం అని అన్నారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు, బీసీల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని వైసిపి పార్టీ గత ఎన్నికల్లో మోసపు వాగ్దానాలతో బీసీల ఓట్లు దండుకొని నిలువునా బీసీలను ముంచారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీ కార్పొరేషన్ల ద్వారా బీసీలలోని అన్ని కులాలకు సబ్సిడీలోన్లు, ఉచిత వృత్తి పనిముట్లు ఇచ్చారని గుర్తు చేశారు. బీసీలపై నిజమైన ప్రేమ కలిగి ఉన్నది ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమేనని, వైసిపిది ధృతరాష్ట్ర కౌగిలి అని బీసీలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముకని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీసీలందరూ కులాల కతీతంగా ఏకమై వైసిపి పార్టీని బంగాళాఖాతంలో కలిపి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా బీసీలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని బీసీ, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, మండల కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ ఎంపీపీ పులి వేముల ఏసుదాసు, పుచ్చినూతల గోపినాథ్ చౌదరి, ఈర్ల వెంకటయ్య, కాలంగి పెద్ద శ్రీనివాసులు, గోసు వెంకటేశ్వర్లు, కోలవట్ల కాశీశ్వర్ రెడ్డి,మేకల వెంకట్




యాదవ్,గౌతగట్ల సుబ్బయ్య, యాదవ్, ఈర్ల పెద్ద కాశయ్య, వెన్నవెంకటరెడ్డి, కుందూరు చిన్న కాశిరెడ్డి, నమ్ముల లక్ష్మయ్య యాదవ్, ఏరువా వెంకటరెడ్డి, గంగాధర్ రెడ్డి, మీర్జాపేట నరసింహులు, ఖాదర్ బాషా, కాశిం వలి, పి.జాన్ బనియన్, లెజెండ్, అనిల్, వి.నాగేంద్ర, బెనర్జీ, డేవిడ్, రాజేంద్రప్రసాద్, నాయకులు, తర్లుపాడు మండల బీసీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ తెలుగుదేశం నాయకులు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# జంకెను కలిసిన దద్దాల

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా వైసిపి అధ్యక్షులు జంకె వెంకట్ రెడ్డిని ఆయన నివాసంలో కనిగిరి నియోజకవర్గం సమన్వయకర్త దద్దాల నారాయణ, పీడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి ఆదివారం



మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జంకే వెంకటరెడ్డిని శాలువతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జంకే వెంకటరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలుతోపాటు అభివృద్ధి చేసారని అన్నారు. కనిగిరి వైసీపికి కంచుకోట అని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ కంటే అత్యధిక మెజార్టీతో దద్దాల నారాయణ ను గెలిపించాలని కోరారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, వెలిగండ్ల, కనిగిరి జడ్పిటిసిలు గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, పీసీ పల్లి ఎంపీపీ అత్యల జఫన్య, ఒకే రెడ్డి, కె.వెంకటరత్నం, ఎంపిటీసీలు నాగేశ్వరరావు, నారాయణస్వామి, మాజీ ఎంపిటీసీ వీరరెడ్డి బ్రహ్మారెడ్డి, ముద్దపాడు సర్పంచ్ మూలే రాజశేఖర్ రెడ్డి, వాగుపల్లి సర్పంచ్ మూలే గోవిందరెడ్డి, చిన్నరపాడు సర్పంచ్ బాబు, వైసిపి నాయకులు దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, నాగార్జున రెడ్డి, మహేంద్ర, పండు, శ్రీహరి రెడ్డి, బీసీ నాయకులు కొండయ్య, గొబ్బిళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ శోభాయాత్రలో బీజేపీ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో జరిగిన శ్రీరామ శోభాయాత్రలో




పాల్గొన్న పట్టణ బీజేపీ నాయకులు గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ ఉపాధ్యక్షులు ఎంవి రమణ, ఉపాధ్యాయులు డాక్టర్ ముర్రి పిచ్చయ్య మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

## పురందేశ్వరికి అభినందనలు తెలిపిన పిడతల రమేష్ కుమార్ రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నంద్యాల జిల్లా పార్టీ కార్యాలయం నందు నంద్యాల కిసాన్ మోర్చా ఇన్చార్జిగా ఎన్నికైనటువంటి పిడతల రమేష్ రెడ్డి



రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కలిసి అభినందనలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా ఇన్చార్జి రమేష్ నాయుడు, నంద్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు, ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# వంచన, విధ్వంసాలకు ప్రతిరూపం జగన్ రెడ్డి పాలన





అద్దంకి, మేజర్ న్యూస్ : దోపిడీ, దౌర్జన్యాలు, దుర్మార్గాలు, విధ్వంసం, వంచనలకు ప్రతిరూపం జగన్ రెడ్డి పాలన అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కొరిసపాడు మండలం ప్రసంగలపాడు గ్రామంలో ఆదివారం సాయంత్రం జరిగింది. ఇంటింటికి పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. మినీ మేనిఫెస్టోలోని మహాశక్తి, రైతులకు అన్నదాత, యువకులకు యువగళం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి రక్షిత మంచినీటి పథకం తో పాటు పూర్ టు రిచ్ కార్యక్రమాలు అమలు చేస్తున్న విషయాన్ని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి తో పాటు పేదలందరికీ మేలు జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అందుకు కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు కార్యకర్తలు పార్టీ అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో కోటి హనుమాన్ చాలీసా పారాయణం





కందుకూరు, మేజర్ న్యూస్ : కోటి హనుమాన్ చాలీసా పారాయణ యజ్ఞం లో భాగంగా 86 వ వారం ఆదివారం ఉదయం కందుకూరు లో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల లో ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణము, మణి దీప వర్ణన 9 సార్లు పారాయణం జరిగింది. కంచర్ల రామయ్య, ధనలక్ష్మి దంపతులు కార్యక్రమంలో పాల్గొని పంచామృత అభిషేకం పూజలు సీతా రామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి



వారి కి స్పటిక నందీశ్వర, శివ లింగం కు,శ్రీచక్ర అధిష్ఠాన దేవత కు నిర్వహించారు,గురుస్వామి హనుమత్ ప్రసాద్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చక్కా కేశవ, జయరామ్, జెపి స్వామి, పెద్దా రావు గురుస్వామి, శ్రీ రామ భక్త భవిష్యత్ బ్రహ్మ శ్రీ పంచముఖ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు,250 మంది విద్యార్థి నీ విద్యార్థులు పాల్గొన్నారు. అయోధ్య ప్రతిష్ట నేపథ్యం లో శ్రీరామ నామం ఒకొక్కరు 108 సార్లు శ్రీరామ రామ రామ అని జపం చేశారు. శరత్ రెడ్డి నిర్మించిన శివ లింగం ఆకారం మండపం అందరినీ అలరించింది. అందరూ కలిసి చేసిన శ్రీరామనామ జపం 27.000 అయోధ్య శ్రీ రామునికి సమర్పించడం జరుగుతుందని ట్రస్ట్ అధ్యక్షుడు హనుమంతరావు తెలిపారు. భవానీ బృందం చేసిన మణి దీప వర్ణన పారాయణం అందరినీ అలరించింది. భక్తులకు కళాశాల యాజమాన్యం స్వామీ వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# కష్టేఫలి విజయానికి మూలం

**- లెఫ్ట్ నెంట్ రమణయ్య**




కందుకూరు, మేజర్ న్యూస్ : కష్టేఫలి నానుడికి తానే తార్కాణమని, సాధారణ కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఆఫీసర్ స్థాయికి ఎదిగానని రిటైర్డ్ లెఫ్ట్ నెంట్ రమణయ్య ఉద్బోధించారు. క్రమశిక్షణ ఉన్నత స్థాయికి మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఆదివారం సీనియర్ ఎన్.సి.సి కాడెట్స్ కు జూనియర్స్ ఏర్పాటుచేసిన వీడ్కోలు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సందేశమిచ్చారు. అనతి కాలంలోనే ప్రకాశంలో ఎన్.సి.సి ఎదుగుదలకు ప్రధాన కారణం విద్యార్థుల క్రమశిక్షణగా ఆయన అభివర్ణించారు.ఎన్.సి.సి కి ఎంపికైన విద్యార్థుల అవిరళ కృషి, చిత్తశుద్ధి ఉన్నతాధికారుల దృష్టిలో ఉన్నందున అనుహ్యంగా కాలేజీకి కూడా ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందని రమణయ్య ప్రశంసించారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ అకడ మిక్స్, ఉద్యోగ, ఉపాధితో పాటు ఎన్.సి.సి నీ కూడా తమ కాలేజీ అగ్రభాగాన ఉండేందుకు కృషి చేస్తున్నామన్నారు. తమ లక్ష్యానికి ఎన్.సి.సి క్యాడేట్స్ ఇస్తున్న తోడ్పాటు కూడా ఎనలేనిదన్నారు. ట్రెక్కింగ్, ఫైరింగ్, తదితర కార్యక్రమాలలో తమ విద్యార్థుల బాగ స్వామ్యానికి ఎన్.సి.సి ఆఫీసర్లు హిమామ్, సంతోష్ లు సహకారం మరువలేనిదని రామయ్య పేర్కొన్నారు. ఇప్పటికే కొందరు సీనియర్ అండర్ ఆఫీసర్లుగా ఎంపికయ్యారని వారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులను కూడా కార్పొరేట్ జాబ్స్ కు దీటుగా అండర్ ఆఫీసర్ లాంటి ఉద్యోగాలకు ప్రోత్సహిస్తామని కాలేజీ ఎన్.సి.సి నిర్వాహకుడు. ఎస్.ఎన్ మీరావలి భరోసా ఇచ్చారు సుదూర ప్రాంతాల్లో జరిగే ఈవెంట్స్ కి కూడా తమలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తూ ఎదుగుదలకు సహకరిస్తున్న కరస్పాండెంట్ రామయ్యను విద్యార్థులు,ఆఫీసర్లు శాలువాతో సత్కరించారు.



# అందరికీ అందుబాటులో ఉంటా... అభివృద్ధి చేసి చూపిస్తా

## టీడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం - మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

### 27 కుటుంబాలు వైసీపిని వీడి టీడిపిలో చేరిక




కనిగిరి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో పీసీ పల్లి మండలం బట్టుపల్లి నుంచి 27 కుటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గద్దెనిక్కాక ఆదాయం పెరగలేదు, ఉద్యోగాలు రాకపోగా ప్రజలపై బాదుడే బాదుడు పథకాన్ని తీసుకొచ్చి అన్ని వర్గాలను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. వైసీపి ప్రభుత్వంలో ఆర్టీసీ, కరెంట్ ఛార్జీలు, నిత్యావసరాల ధరలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారం మోపిందన్నారు. చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచారని విమర్శించారు. సంక్రాంతి కానుక, క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా ఏమయ్యాయని ప్రశ్నించారు.తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు నాణ్యమైన మద్యం సరఫరా చేస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాసిరకం మద్యం తీసుకువచ్చి ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతానని జగన్ చెప్పి మోసం చేశాడని తెలిపారు. కనిగిరి నియోజవర్గ అభివృద్ధికి బాటలు వేసేందుకు గాను ఇచ్చిన 5 గ్యారెంటీలకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రా...కదలిరా సభ సాక్షిగా హామీ ఇవ్వడం గొప్పవిషయం అన్నారు. పేదలను సంపన్నులను చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీ కార్యకర్తల డిమాండ్లను పరిష్కరిస్తామని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో మన్నేపల్లి భాస్కర్, యిర్మియా, శ్యాంసన్, యోహాన్, జాన్ పీటర్, జయరావు, డబ్బుకొట్టు నాగరాజు యాదవ్, నాగార్జున, పాండు, ఏసురత్నం, నాగయ్య, కృష్ణ, తుఫాన్, అభిషేక్, చిట్టి, మాలకొండయ్య, రవి కుమార్, బి.కృష్ణారెడ్డి, ఆదినారాయణ, మనోహర్, వెంకటరమణయ్య, నరసింహారావు, నాగేంద్ర, ఆదిలక్షమ్మ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు చేరువలో చెన్నకేశవుడు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని కేశవస్వామిపేటలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ ఆదేశముల మేరకు సనాతన ధర్మం, ఆలయాల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కొరకు 21 వ తేదీ నుండి వారం రోజుల పాటు జిల్లాలోని పలు ప్రాంతాలలో శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి ధర్మ ప్రచార రథ వారోత్సవములు నిర్వహించడం జరుగుచున్నది. ముందుగా ధర్మాప్రచార రథమును ఛైర్మన్, కార్యనిర్వహణాధికారి జండా ఊపి ప్రారంభించారు. మొదటి రోజు మామిడిపాలెం, సీతారామపురములో వేంచేసియున్న శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానములో అభిషేకం, గోపూజ, ప్రత్యేక అలంకరణ జరిగినది. సాంస్కృతిక కార్యక్రమంలో భక్తి గీతాలాపన జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములు పి.రమనాధాచార్యులు, నాగార్జున దేవ్, శ్రీధర్,వి. కె.రాంబాబు, యం. రాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ ఈదుపల్లి గురునాధరావు, కార్యనిర్వహణాధికారి, డి.రజనికుమారి ధర్మకర్తల మండలి సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు, ఈమని మదన్ మోహన్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాద వినియోగం జరిగింది.

# పోతులూరి శివబ్రహ్మాచారికి బహుముఖ ప్రజ్ఞాశాలి అవార్డు ప్రదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోతులూరి శివబ్రహ్మ చార్యులుకి అరుదైన గౌరవం దక్కింది. సంస్థ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి టిఎన్ఆర్ ఫౌండేషన్, లిటిల్ ఛామ్స్ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బహుముఖ ప్రజ్ఞాశాలి అవార్డును ప్రదానం చేశారు. ఆదివారం నగరంలోని ఓలనిశర్మ కళాశాలలో జరిగిన పురష్కారాల ప్రధానోత్సవంలో ఈ అవార్డును అందజేశారు. సంస్థ ద్వారా చేస్తున్న సేవలను కార్యక్రమానికి అతిథులుగా హాజరైన వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు మధు సూదనాచార్య, బ్రహ్మశ్రీ ఏల్చూరి ప్రదీప్ శాస్త్రి, ఒంగోలు నగర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మోటే భాస్కర్, జిల్లా బిసి సంయుక్త కార్యదర్శి వంకేశ్వరం, గోవింద్ బ్రహ్మశ్రీ, కందుకూరి విజయ్ మారెళ్ళ సుబ్బారావు, తదితరులు పాల్గొని అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పోకడ విడనాడాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు -



ఒంగోలు, మేజర్‌న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశత్వం వీడి అంగన్ వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదివారం ఒంగోలు కలెక్టరేట్ ఎదుట జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత, ప్రజా సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 12 నుండి సమ్మె చేస్తున్నారని నేటికి 41 రోజులకు చేరిందని తెలిపారు. పదే పదే విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం స్పందించక పోవడంతో తప్పక సమ్మెలోకి వెళ్ళే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వమే కల్పించిందని, ప్రక్క రాష్ట్రంలో కన్నా వెయ్యి రూపాయలు ఎక్కువ జీతం మనరాష్ట్రంలో అంగన్వాడీ లకు ఇస్తామన్న ముఖ్యమంత్రి వాగ్దానం నెరవేరలేదని అన్నారు. న్యాయసమ్మతంగా శాంతియుతంగా వారు చేస్తున్న సమ్మెను మానవతా హృదయంతో పరిశీలించి ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం పంతాలు వీడి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తొరతోటి ఆనంద్ మాదిగ, దళిత ఉద్యమ నాయకులు ప్రముఖ న్యాయవాది యం.బుద్దకోటి మాట్లాడుతూ సామాజిక న్యాయానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేసిందని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, అనగారిన వర్గాల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఎవరికోసం సామాజిక యాత్ర చేస్తున్నారని వారు ప్రశ్నించారు. పౌరుల హక్కులను గుర్తించాలని, వారి హక్కులను తీర్చాలని, సామాజిక యాత్రలు జరిపే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అంగన్వాడీ ల న్యాయమైన కోర్కెలు కనబడకపోవడం శోచనీయని అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ, లేకపోతే పేదలనందరినీ ఐక్య ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. అన్నపూర్ణ, ఐద్వాజిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.కల్పన తదితరులు పాల్గొని మాట్లాడారు.

# ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



### ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు విజయ

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్టంలో మద్యం ఏరులై పారుతున్నదని దీనిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం చెందిందని దీనిని నివారించుటకు ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 'మద్యంపై యుద్ధం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు మర్రి విజయ తెలిపారు. ఆదివారం స్థానిక మల్లయ్య లింగం భవన్ నందు మద్యం పై యుద్ధం ఛలో విజయవాడ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ మద్యపానం వలన 70 శాతం కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని చిన్నా వయసులోనే అనేకమంది ప్రాణాలు కోల్పోవడం, అనారోగ్యం పాలవడం జరుగుతుందన్నారు. నేను విన్నాను, నేను వున్నాను అంటూ అధికారంలోకి వస్తే మద్యపానం పూర్తిగా రద్దు చేస్తానని ఎన్నికల వాగ్దానం చేసి ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని తీరా అధికారంలోకి వచ్చాకా రద్దు చేయకపోగా మరింతగా రేట్లు పెంచి ప్రాణాలను హరించే విధంగా చీఫ్ క్వాలిటి తో మద్యం అమ్మకాలతోనే ఆదాయం పొందుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 31వ తేదిన 'మద్యం పై యుద్ధం' ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, మద్యం నియంత్రణ కోసం సాగుతున్న పోరులో ప్రజలు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సహాయకార్యదర్శి రావులపల్లి లక్ష్మి, సభ్యురాలు లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# దళిత ద్రోహి జగన్...

### జగన్ నిర్లక్ష్య తీరుతో జైల్లో మగ్గిపోతున్న కోడి కత్తి శ్రీను

### మీడియాతో తెలుగు మహిళా ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షురాలు రావుల పద్మజ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : సిఎం జగన్మోహన్‌రెడ్డి దళిత ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారని తెలుగు మహిళా ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు రావుల పద్మజ అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.

దళితులకు మేనమామ అని చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి తీరు వలన గత ఐదు సంవత్సరాల నుండి కోడి కత్తి శ్రీను జైల్‌లో మగ్గిపోతున్నారన్నారు. జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెబితే ఆ కేసు కొట్టేస్తారు. కాని జగన్ కోర్టుకు వచ్చే తీరక లేదన్నారు. దీంతో ఆయా కుటుంబం జగన్‌రెడ్డి తీరు వలన దుర్భర పరిస్థితి అనుభవిస్తుందన్నారు. 125 అంబేద్కర్ విగ్రహం పెట్టడం కాదు, ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. కోడి కత్తి శ్రీనుకు జైలు జీవితం నుండి విముక్తి కల్పించాలని కోరారు. దొంగ కేసుల్లో మగ్గిపోతున్న కోడి కత్తి కేసు శ్రీను కుటుంబానికి ఆసరాగా ఉండాలని తెలుగు మహిళలు జగన్ ప్రభుత్వానికి సూచించారు.

ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు ఆర్ల వెంకట రత్నం, టి. రమాదేవి, నీలం నరసమ్మ, బీరం అరుణారెడ్డి, నిడమానూరి పావనిలు పాల్గొన్నారు.

## పురంధేశ్వరికి నారాయణ వినతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు రైల్వే బ్రిడ్జి సమస్యపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరికి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జీవీ నారాయణ వినతిపత్రం అందచేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, సీనియర్ బిజెపి నాయకులు కాసులు తదితరులు పాల్గొన్నారు.

## సొపాటి జయ రావు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వేగేశన



పిట్టలవానిపాలెం,మేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెం మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సొపాటి గ్లోరి యానేట్ మామయ్య అయిన సొపాటి జయ రావు ఆదివారం నాడు మృతి చెందగా ఆయన పార్ధివ దేహానికి పూలమాలలు వేసి నివాళులార్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్ధించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పోలేరమ్మకు పొంగళ్ళు



జరుగుమల్లి, మేజర్ న్యూస్: మండల పరిధి లోని కామే పల్లి గ్రామం లో వేరు చేసి ఉన్న పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్య లో చేరుకొని అమ్మవారి మొక్కులు చెల్లించారు. మండల ంలోని పలు గ్రామాలతో పాటు పక్క మండలాలైన సింగరాయకొండ, టంగుటూరు, కొండపి, పొన్నలూరు, కందుకూరు మండలం నుంచి చేరుకుని మొక్కులు చెల్లించారు. అమ్మవారి దర్శనానంతరం వచ్చిన భక్తులం దరికీ తీర్థప్రసాదాలు పంచిపెట్టినట్టు ఆలయ కార్యని ర్వణాధికారి ఆర్.శివశంకర్ తెలిపారు.

## బహుజన యూనియన్ జిల్లా అధ్యక్షునిగా వెంకటేశ్వర్లు

ఒంగోలు, మేజర్‌న్యూస్: శనివారం 33/11 కెవి మార్కెట్ ఉపకేంద్రం వద్ద ఆంధ్రప్రదేశ్ బహుజన ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ యూనియన్ జెండాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేళ్ల అంజయ్య ఆవిష్కరించారు. ఎల్‌బిజి భవన్‌లో యూనియన్ సమావేశం జరిగింది. డి1 సెక్షన్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేయుచున్న బొమ్మతోటి వెంకటేశ్వర్లు వైయస్ఆర్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్‌కి రాజీనామా చేసి బహుజన యూనియన్‌లో తన అనుచ రులతో కలసి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేళ్ల అంజయ్య, జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మీరావలి, జిల్లా కార్యదర్శి పి.చంద్రశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యం.మోహన్ రావు, జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ ఎ.శివ నాగేశ్వరరావు, అన్ని డివిజన్‌ల అధ్యక్ష కార్యదర్శులు, ఒంగోలు డి1 సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ గెలుపుకు కష్టపడి పనిచేయాలి: బిఎన్ విజయకుమార్







మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఇనమనమేళ్లూరు గ్రామ అంబేద్కర్ కాలనిలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొని కాలనిలో ఏర్పాటు చేసిన సభ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి బి.ఎన్.విజయ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మందపల్లి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు నైనాల భావన్నా రాయణ, కొండూరి ప్రభాకర్ రెడ్డి, దోప్పా శేషయ్య, మండవ గోపి, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు రెబ్బవరపు ప్రభాకర్, తెలుగు యువత జోసెఫ్, దోప్పా సుబ్బయ్య, ముళ్లూరి మురళి, గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షులు పాలగిటి ఏలీయా, గంగవరపు ప్రసన్న కుమార్, ఉప్పుగుండూరి ఆంజనేయులు, రావులపల్లి అంజయ్య, బీమవరపు శ్రీనివాసరావు, ఆళ్ళ రామాంజ నేయులు, ఊదరగుడి ఆదినారాయణ, అబోతు వేణు, ఏడ్లూరి సురేష్, బత్తుల గోపి, ఊదరగుడి బాబు, తాబేటీ వెంకట్రావు, మందపల్లి వినయ్, ఏడ్లూరి ఆంజనేయులు, జిలగా నాగేశ్వరా, గంగోలు శ్రీను, తలతోటి అశోక్, నల్లబోతుల సుబ్బారాయుడు, మంగ మ్మ, పులి వెంకటేశ్వర్లు, దార సమూయేలు, ఏడ్లూరి అనిల్, ఏడ్లూరి అబ్బాస్, ఏడ్లూరి వంశీ, యాదల రాం బాబు, తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# శ్రీరాముల శోభా యాత్ర ప్రారంభించిన విశ్వ హిందూ పరిషత్



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అనుమాలిపేట శ్రీ రుక్మిణి సత్య భామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం వద్ద శ్రీరామ మందిరం 22వ తేదీ ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీ రామల శోభా యాత్ర ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సంఘం వేటపాలెం వారు నిర్వహించడం జరిగింది. ఈ శోభా యాత్ర అనుమల్లి పేట నుండి ప్రారంభమై వేటపాలెం నాయని పల్లి రావూరిపేట చేరి మరలా వేటపాలెం కూడలి నుండి ఆలయం చేరుతుందని పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు తెలిపారు. నాగ శ్రీనివాస్ మాట్లాడుతూ సోమవారం అయోధ్యలో బాల రామ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా మనం ప్రతి ఒక్కరు కూడా ఐదు జ్యోతులను వెలిగించి భక్తి శ్రద్దలతో స్వామిని పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ గోవర్ధన్, సురేష్, రాజ్యలక్ష్మి, గాయత్రీ, శ్రీలక్ష్మి, గుత్తి శ్రీనివాస బాబు తదితరులు పాల్గొన్నారు.

# పోతురాజు స్వామి కొలుపులో పాల్గొన్న ఆనందబాబు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని రాష్ట్ర మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ ప్యోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు అన్నారు.వేమూరు మండలం అబ్బనగూడవల్లి గ్రామానికి చెందిన వేమూరు నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి శోభిల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన పోతురాజు స్వామి వారి కొలుపులలో పాల్గొన్న మాజీ మంత్రి ఆనంద బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక, అప్రజా స్వామీక పాలన సాగుతుందని,దేవుడు కరుణించి రాష్ట్రానికి రామరాజ్యం వచ్చేలా ప్రసాదించాలని ఆయన కోరారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఏ ఒక్కరు సుఖశాంతులతో లేరన్నారు.ఈ కార్యక్ర్రమం లో వేమూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త ఉసా రాజేష్,వేమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కులగణాల సర్వే వేగవంతంగా చేపట్టాలి: ఎంపీడీవో



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 19 తేదీ నుంచి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కులగణాల సర్వే కార్యక్రమం చేపట్టినట్టు ఎంపీడీవో కే.జలజాక్షి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో కులగణాల సర్వే కార్యక్రమంను సందర్శించారు. అయితే ఇప్పటివరకు ఈ గ్రామంలో ఎన్ని చేశారని అడిగి తెలుసుకున్నారు. సర్వర్ అలా వచ్చి అలా పోతుందని దానివల్ల ఈ కార్యక్రమం ఆలస్యం అవుతుందని ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ ఎంపీడీవో తెలిపారు. వాస్తవంగా సర్వర్ సమస్య మండలం అన్ని గ్రామాల్లో ఇదే సమస్య ఉందని ఎంపీడీవో తెలిపారు. వీలైనంత త్వరలో ఇచ్చిన టార్గెట్లకు పూర్తి చేయుటకు ఈ కార్యక్రమం విజయవంతం చేపట్టాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ ఆలయ ప్రతిష్ట



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని అల్లూరు నత్తల వారి పాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘము ఆలయ ప్రతిష్ట ఈనెల 26వ తేదీ అనగా శుక్రవారం ఉదయం 10 గంటలకు మహోత్సవం కన్నుల పండుగగానిర్వహిస్తున్నట్లు జిఆలయ నిర్వాహక పెద్దలు తెలిపారు.ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘము ఆలయ ప్రతిష్ట కు కులమతాలకు అతీతంగా పాల్గొని ప్రభువా దీవెనలు ఆయన కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని ప్రత్యేక పిలుపునిచ్చారు.ముఖ్య అతిథులుగా మోస్ట్ రైట్ రెవరెండ్ కే.ఫ్రెడ్రిక్ పరదేశి బాబు,రైట్ రెవరెండ్ కూరకులు రత్న మోహన్, చిన్నం కిషోర్ బాబు, కే. జోసెఫ్ కెరీ, బి. శారదా దేవి, డేటా. అశోక్ కుమార్, జి.జ్ఞానరాజు, దాసరి రవీంద్ర వర్మ,ఎమ్మెల్యే కోన రఘుపతి,ఎంపీ నందిగామ సురేష్,మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్,వేగేసిన నరేంద్ర వర్మ,గ్రామ సర్పంచ్ ఉప్పు చెంచులక్ష్మి,బడుగు ప్రకాష్ మాజీ సర్పంచ్‌ప్రేమతో ఆహ్వానించువారు రెవరెండ్ ఎస్ కిరణ్ కుమార్ సంఘ కాపరి, గ్రామ సంఘ పెద్దలు మేకల ఎలీషా, కూచిపూడిచంద్రమోహన్,సలగల కిరణ్ కుమార్,బెజ్జం భూషణ్ రావు,నత్తల ప్రసాద్ ,తురుమెళ్ళ ప్రసాద్,గుండాల శేవిరయ్య, నత్తల సురేష్, బడుగు దేవానంద్, మండే సూర్య ప్రకాష్,స్త్రీల సమాజం, బెజ్జం కమల కుమారి, నత్తల ఉషారాణి, బడుగు రజిని, బొలిమేర సరోజిని, తురిమెళ్ళ ఉషారాణి, ముకిరి మరియమ్మ, గుండాల సుభాషిని,ఆలయ కమిటీ నిర్వాహకులు యవనస్తులు సండే స్కూల్ చిన్నారులు.

# మహనీయుల అడుగు జాడల్లో నడవాలి

దర్శి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జాతి పిత గాంధీజీ, నెహ్రు, బోస్ మొదలగు మహనుభావులను యువత ఆదర్శంగా తీసుకొని వారి అడుగు జాడలలో నడవాలని పంచాయతీ రాజ్ ఎఈ మొగిలి వెంకటేశ్వర్లు కోరారు. దర్శి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో దర్శి నియోజకవర్గం బహుజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సరం కేలండర్‌ను ఆ సంఘం సీనియర్ నాయకులు ముండ్లమూరు మండలం పంచాయితీ రాజ్ ఏఈ మొగిలి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బహుజన రచయిత అట్లూరి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ తెలుగు ఉపాధ్యాయుడు రచయిత గుర్రం మల్లికార్జున్ మాట్లాడుతూ బహుజనులందరూ ఏకత్రాటిపై నడిచి విద్యా వ్యవస్థను ముందుకు తీసుకు వెళ్ళేందుకు కృషి చేయాలని అన్నారు. దర్శి



మండల యుటీఎఫ్ నాయకులు మీనిగా శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను సేవలను ఆయన విగ్రహాలలోకాకుండా అంబేద్కర్ రచించిన పుస్తకాలలో చూడాలి అన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి బహుజన సమైక్య నాయకులు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బహుజన ఉద్యోగ నాయకులు ఇట్లా వెంకటేశ్వర్లు, సిహెచ్ అంజనేయులు, నాగార్జున విక్రమ్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు, నాయకులు తెనాలి రవిబాబు, మాజీ సైనికుల వెంకటస్వామి, దర్శి మండల బాధ్యులు కొడవటికోటేశ్వరరావు, ముండ్లమూరు బాధ్యులు ఆర్ బాబురావు, దర్శి మండల బాధ్యులు ఎం నాగేశ్వరరావు, కొనేటి శ్రీను, లోకసాని రత్నం, కురిచేడు మండలం బాధ్యులు మన్నే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆపద వస్తే ఆదుకుంటాం: గరికపాటి

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ప్రజలకు ఏదైనా ఆపద వస్తే ఆదుకోవటానికి ముందు ఉంటామని దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ అన్నారు. ముండ్లమూరు మండలంలోని రమణారెడ్డి పాలెం గ్రామానికి చెందిన నూకతోటి సురేష్ కుమారుడు రోహన్ సాంబారులో పడి వొళ్ళంతా కాలింది. రోహన్ గుంటూరు హాస్పటల్‌లో చికిత్స పొందు తున్నాడు. విషయం



తెలుసుకున్న దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్ రూ.50వేల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆ నగదును వెంకట్ సోదరుడు గరికపాటి గోపి గుంటూరు వెళ్లి నగదు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన శంఖవరప్పాడు వడియ రాజులు

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని శంఖవరం పాడు గ్రామానికి చెందిన వడియ రాజులు 50 కుటుంబాలు ఆదివారం వైఎస్ఆర్సిపిలో చేరారు. సింగరకొండ రహదారిలోని పార్టీ కార్యాలయం నందు కోట వెంకట్రామిరెడ్డి



ఆధ్వర్యంలో ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి ని కలిసి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వారందరికీ ఇంచార్జ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన కోరారు.

## కొండయ్యను కల్సిన ప్రకాశం జిల్లా నాయకులు



చీరాల, మేజర్ న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎంఎం కొండయ్యను ప్రకాశం జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం ప్రకాశం జిల్లా నాయకులు ఎంఎం కొండయ్యను మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్చం అందజేశారు. ఎంఎం కొండయ్యను కల్సిన వారిలో ప్రకాశం జిల్లా నాయకులు మారుబోయిన నగేష్, మారుబోయిన దొరబాబు, అరుణ్, రత్తయ్య తదితరులు ఉన్నారు.

## మండల టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా షేక్ బాబర్ బాషా, షేక్ బాజీ

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఇంకొల్లుకు చెందిన షేక్ బాబర్ బాషా, షేక్ బాజీలు నియమితులయ్యారు. ఈ మేరకు నూతన కమిటీని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు ఆమోదించారని ఇంకొల్లు మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉపాధ్యక్షులుగా ఇం కొల్లుకు చెందిన షేక్ వలి, ఇడుపుల





పాడుకు చెందిన షేక్ మహబూబ్ సుభాని, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఇంకొల్లుకు చెందిన సయ్యద్ కీదరవలి, షేక్ సూరజ్, షేక్ ఖాసిం, కార్యదర్శులుగా పావులూరుకు చెందిన షేక్ సుభాని, నాగండ్లకు చెందిన షేక్ మోదిన్, కొణికి టీడీ చెందిన షేక్ కరీముల్లా, కార్యవర్గ సభ్యులుగా కొణికి చెందిన సయ్యద్ కరీముల్లా, ఇంకొల్లుకు చెందిన పటాన్ బాజి మహమ్మద్ ఇసుబ్, షేక్ కలేషాలు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు.

## షర్మిల ప్రమాణ స్వీకారానికి వెళ్లిన కొండా రెడ్డి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ పుట్లూరి కొండారెడ్డి ఆధ్వర్యంలో రెండు వాహనాలలో రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల రెడ్డి ప్రమాణస్వీకారానికి బయలు దేరి వెళ్లారు. దర్శి నుండి మండల అధ్యక్షులు సమన్వ యకర్తలు కర్ర పుల్లారెడ్డి, కొప్పుల సాయి కృష్ణ, పొలు చిన్న కోటయ్య, నరసింహా రావు వెంకటేశ్వర రెడ్డి, వల్లపు శంకర్, లోకిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, నాయకులు బయ



లుదేరి వెళ్లారు. గడియార స్థంభం సెంటర్‌లో గల వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, అధికార పార్టీ గాని ప్రతిపక్ష పార్టీ గాని ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలు కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు.

## పరిశుభ్రతకు పెద్ద పీట

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతీలో పరిశుభ్రతకు పెద్ద పీట వేసినట్లు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. నగర పంచా యతీలోని 10, 11వ వార్డుల్లో చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య పను లను పర్యవేక్షించి, ఎప్పటి కప్పుడు సైడ్ కాలువలు శుభ్రం



చేయాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పసుపులేటి దత్తాత్రేయ, నారాయణ, కల్లూరి సుబ్బు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తకు నగదు అందచేసిన గరికపాటి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పసుపుగల్లు గ్రామా నికి చెందిన టిడిపి కార్య కర్తకు గరికపాటి వెంకట్ సోదరుడు గోపి నగదు అందచేశారు. ఆ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త డి. బ్రహ్మం తండ్రి మీరా వలి



అనారోగ్యంతో మృతి చెందారు. పసుపుగల్లు లోని వారి నివాసంకు వెళ్లి గోపి పరామర్శించారు. ఐదు వేలు రూపాయలు నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇందూరి పిచ్చిరెడ్డి, మాజీ జడ్.పి.టి.సి పొల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి మరియు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబులు లబ్దిదారు లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో లో ఆదివారం సాయి ప్యాలెస్ రోడ్డులో నివాసముంటున్న షేక్ ఫాతిమా అనే లబ్ది దారురాలికి కరణం బలరాం, వెంకటేష్‌బాబులు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారురాలు అయిన షేక్ ఫాతిమాకి కరణం బలరాం మరియు కరణం వెంకటేష్‌బాబులు రూ.5.50లక్షల చెక్కును అందజేశారు. అనంతరం కరణం బలరాం, వెంకటేష్‌బాబులు మాట్లాడుతూ పేదరికంలో ఉన్న అనేక మందికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి సహాయనిధిని అందజేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర కుల ఆధారిత సమాచార సేకరణకు వార్డు ప్రజలు సహకరించండి

### - కమిషనర్ వై.రామకృష్ణయ్య



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈనెల 19నుంచి గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని వార్డు సచివాలయ సిబ్బంది వార్డు వాలంటీర్స్ కలిసి ప్రతి నివాసాన్ని సందర్శించి కుల గణనకు సంబంధించిన సమగ్ర సమాచారం సేకరిస్తున్నారు ఆదివారం యదావిధిగా వార్డులల్లో జరుగుతున్న కులగణన సర్వే తీరును కమిషనర్ స్వయంగా పరిశీలించి వార్డు ప్రజలు సచివాలయ సిబ్బందికి, వాలంటీర్స్‌కు సహకరించి సమగ్రమైన సమాచారాన్ని అందించి సహకరించగలరని ప్రజలను కమిషనర్ వై.రామకృష్ణయ్య కోరారు.

## రోడ్డు నిర్మాణం వేగవంతం చేయాలి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ఏరియా హాస్పటల్‌కు వెళ్ళే ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని శాసన సభ్యుడు కరణం బలరాం అన్నారు. స్థానిక మసీదు సెంటర్ వద్ద



ఆదివారం కూడా జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులు మరియు నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులలో జాప్యం జరుగుతుందని దీంతో రాకపోకలకు అంతరాయం కల్గుతుందని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజల అవసరాల న ఇమిత్తం ఉపయోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో వైసీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలి

## - కొరిసపాడు మండల కార్యకర్తలతో సమీక్ష సమావేశం

అద్దంకి, మేజర్‌న్యూస్: నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు. సింగరకొండ రోడ్డు లోని వైఎస్ఆర్సిపి కార్యాలయం వద్ద కొరిసపాడు మండల నాయకులు, కార్యకర్తలతో సమీక్ష



సమావేశం ఆదివారం ఉదయం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హనిమిరెడ్డి తో పాటు అద్దంకి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వై వి భద్రారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మారం వెంకారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలోనూ, రాష్ట్ర అభివృద్ధిలోనూ ఎక్కడా రాజీ పడకుండా అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేయాలని, అద్దంకిలో వైకాపా జెండా ఎగరవేసేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొరిసపాడు మండలంలోని నాయకులు కార్యకర్తలు వివిధ హోదాలలోని పార్టీ అనుబంధం నేతలు పాల్గొన్నారు.

# 41వ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, అయాలు వేతనాలు పెంచాలని చేస్తున్న సమ్మె 41వ రోజు చేరిందని, అయినా ముఖ్యమంత్రి మొండిగా ఉండటం మంచిది కాదని, రాఘవు



ఎన్నికలలో బుద్ది చెప్పే విధంగా చేస్తామని సిఐటియు నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. ఈ సమ్మెలో అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలపగా సిఐటియు, రైతు, డి.వై.ఎఫ్.ఐ నాయకులు ఉప్పుటూరి నాగరాజు, సందు వెంకటేశ్వరరావు, ఈమని నాగేశ్వరరావు, గోగు వెంకయ్య, రంగనాయకులు, తిరపతమ్మ, విజయమ్మ, అజితా కుమారి, నాగమణి, బాలమ్మ పాల్గొన్నారు.

# మండలంలో వేగవంతంగా కులగణన సర్వే

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే మండలంలో సచివాలయం సిబ్బంది వాలంటీర్లు వేగవంతంగా నిర్వహిస్తున్నారు.ఆదివారం మండలంలోని కోవిలంపాడు సచివాలయం పరిధిలోని కోవిలంపాడు, శీలంవారిపల్లె గ్రామాలలో సిబ్బంది వాలంటీర్లు నిర్వహిస్తున్న కులగణన సర్వేను యంపిడిఓ చేవూరి రామచంద్రరావు, కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి, సంక్షేమ సహాయకురాలు



సుగుణ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ కులగణన నమోదు చేస్తున్న సిబ్బంది వాలంటీర్లు సమన్వయంతో క్షుణ్ణంగా అన్ని వివరాలు సేకరించి ఎటువంటి వివాదాలకు అవకతవకలు తావులేకుండా భాధ్యతగా నమోదు చేయాలని అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా కులగణన సర్వే పూర్తిచేయాలని తెలిపి సర్వే నమోదును పరిశీలించారు. అదేవిధంగా సిఎస్ పురం పంచాయితీలో నిర్వహిస్తున్న సర్వేను పంచాయితీ కార్యదర్శి రాంప్రసాద్ పరిశీలించారు. కులగణన సర్వే కార్యక్రమంలో ఆయా సచివాలయంల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ ఆధ్వర్యంలో అన్నదానం



పంగులూరు, మేజర్ న్యూస్: శబరిమల వచ్చే వేలాదిమంది అయ్యప్పలకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో 40 రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ శంకరాచార్య తెలిపారు. శబరిమల తొలిగడప ఎరిమేలి లో అన్నదాన శిబిర నిర్వహణాధికారి శ్రీ శంకరాచారి గురుస్వామి ,అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ



,జాతీయ విభాగం వారి ఆద్వర్యం లో ఆంధ్రరాష్ట్ర ప్రధాన కార్య దర్శి శ్రీ శంకరాచారి శబరిమల తొలిగడప ఎరిమేలిలో నిరంతరంగా 40 రోజుల పాటు అన్నదానం నిర్వహించారు .మహా అన్నదానం కార్యక్రమం ఎరిమేలి శ్రీ పేట శాస్త్రాదేవాలయం ,శబరి హోమ్స్ దగ్గర నిన్నటి తో దిగ్విజయంగా పూర్తిజేసుకొని స్వగ్రామం బాపట్ల జిల్లా సంతరావూరు గ్రామం విచ్చేసిన సందర్భంగా శ్రీ శంకరాచార్య విలేఖరులతో మాట్లాడుతూ ఈసంవత్సరం కూడా గత సంవత్సం కంటే రెట్టింపు భక్తులు ఆంధ్ర,తెలంగాణ , ఒడిస్సా తమిళనాడు, కర్ణాటక, కేరళ మొఎఎ రాష్ట్రాల వారు , శ్రీలంక అండమాన్ నికోబార్, మలేషియా మొదలగు దూరదేశాల అయ్యప్ప భక్తులు తాము నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్పల సౌకర్యం కోసం పలు శిబిరాలను పళని టెన్ కాశీ,నారాయణతోడు మొదలగు ప్రాంతాల్లో కూడా అన్నదాన శిబిరాలలో ఏబి ఏపి సేవలు విస్తృతం చేసామన్నారు.

అనేక మంది శబరిమల ను సందర్శంచే భక్తులకు ఎంతో మంది దాతల ఆర్థిక, సహాయ సహకారాలతో ఒక్క పూట భోజనం, రెండు పూట్ల బిక్ష ను , ఉచిత వసతి ని కూడా ఏర్పాటు చేయుట జరిగిందని తెలిపారు .ఈ మహత్తర కార్య క్రమానికి అనూహ్యంగా స్పందించి ఆర్థిక రూపేణా,వస్తు,ఆహార ముడిసరకు రూపేణా సహాయ సహకారాలందించి న ప్రతిఒక్క ధాతకు పేరు పేరున కృతజ్ఞత లు తెలియజేశారు. శ్రీ అయ్యప్ప స్వామి వారి తిరువాభరణాలు తీసుకొని వచ్చే స్వాములకు వారితో పాటు శబరిమల అరణ్యామార్గంలో వారితో పాటు ప్రయాణించు షుమారుగా 400-500 మంది స్వాముల కి కూడా లెహా ఫారెస్ట్ ఎస్టేట్ వద్ద అన్నదానం జేయుట జరిగింది అన్నారు. శ్రీ స్వామి వారి ఆశీస్సుల తో వచ్చే సంవత్సరం 60 రోజుల వరకు అన్ని అన్నదాన శిబిరాలను ఇదే స్ఫూర్తి తో ఎన్ని కష్ట నష్టాలను ఓర్చుకో నైనా విజయవంతం గా నిర్వహించగలమని ఏ బి ఏ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకరాచార్య తెలిపారు.

# పంగులూరు లో శ్రీరామ చంద్రుని మహా ర్యాలీ

పంగులూరు, మేజర్ న్యూస్ : మహా పవిత్రమైనటువంటి అయోధ్య శ్రీ రాముల వారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా జరిగేటువంటి స్వామి వారు ఉత్సవాల్లో భాగంగా శ్రీరాముల వారి చిత్రపటం జండా ఊరేగింపు తో మహా ర్యాలీ నిర్వహిస్తున్నామని వీరబ్రహ్మేంద్రస్వామి మఠ నిర్వాహకులు చేబ్రోలు రవిచంద్ర చారి తెలిపారు. సోమవారం స్వామివారి ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. గ్రామం లోని శ్రీరాముని భక్తులు ఉదయం బ్రహ్మంగారి మఠం లోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దగ్గర నుంచి ర్యాలీ ప్రారంభమవుతుంది అని ప్రతి ఒక్కళ్ళు భక్తిశ్రద్ధలతోటి ర్యాలీలో పాల్గొనవలసిందిగా కోరారు. పంగులూరు గ్రామ పెద్దలు రామభక్తులు కలిసి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా రవిచంద్ర చారి తెలియజేశారు.

# కులగణనకు అందరూ సహకరించాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల జరుగుతున్న కుల గణన కార్య క్రమాన్ని ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో కె.లలిత మండలంలోని సీతారాంపురం గ్రామంలో సచివాలయ సిబ్బంది వాలంటరీలు కలసి కులగనణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయపథంలో నడపాలని దేశంలో ఏ కులం వారు ఎంతమంది ఉన్నారు. దానిని బట్టి రిజర్వేషన్లు ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం దేవస్థానం ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై స్వామివారికి పంచామృత ఫలాభిషేకం



పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు, ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణచేసి దేవస్థానం అర్చకులు యం.ప్రసాదుశర్మ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం కళా మండపంలో గోమాతను పూజించి గోపూజ కార్యక్రమం నిర్వహించి తదుపరి దేవస్థానం వారి అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవెద్యం సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్నఆదినారాయణ, ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ ప్రముఖులు జిలకర నారాయణ, కండక్టర్ మధు, కొమ్మినేని వెంకటరావు, తోటరామయ్య, సిహెచ్ శ్రీనివాసులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# జంకెకు నేతలు సన్మానం

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా వైసిపి అధ్యక్షులు జంకె వెంకట్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ఈ సందర్భంగా శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందచేశారు. స్థానిక నేతలు వైసిపి అధిష్టానం గుర్తించి అవకాశం ఇవ్వడం శుభ పరిణామం అని పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి అన్నారు. వైయస్సార్ సిపి కనిగిరిలో జండా ఎగరడం ఖాయమని అధిక మెజారిటీతో అభ్యర్థి గెలవలవ నున్నారని వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. జిల్లా అధ్యక్షుడిని కలిసిన వారిలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ ప్రసాద్ రెడ్డి, వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, పీసీపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి, కనిగిరి నియోజకవర్గం దళిత నాయకులు కటికల వెంకటరత్నం, పీ.సీ.పల్లి ఎంపీపీ అత్యల జఫన్య, ఎంపీటీసీలు నాగేశ్వరరావు, నారాయణస్వామి, మాజీ ఎంపీటీసీ వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, ముద్దపాడు



సర్పంచ్ మూలే రాజశేఖర్ రెడ్డి, వాగుపల్లి సర్పంచ్ మూలే గోవిందరెడ్డి, చిన్నర్లపాడు సర్పంచ్ బాబు, వైసిపి నాయకులు దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, నాగార్జున రెడ్డి, మహేంద్ర, పండు, శ్రీహరి రెడ్డి, బీసీ నాయకులు కొండయ్య, గొబ్బిళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇమ్మానియేలును పరామర్శించిన కృష్ణ చైతన్య



అద్దంకి, మేజర్‌న్యూస్: బల్లి కురవ మండలం ఎస్ ఎల్ గుడిపాడు ఎస్సీ కాలనీకి చెందిన మేదర ఇమ్మాని యేలు సాధు నగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న శాఫ్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని ఇమ్మానియేలు ను పరామర్శించారు. కృష్ణ చైతన్య తో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## 41వ రోజు అంగన్వాడీల నిరవధిక సమ్మె

గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న సమ్మె 41వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు కార్యకర్తలను భయభ్రాంతులకు గురి



చేసేందుకు ఛలో విజయవాడ ధర్నాకు అంగన్వాడీలకు పర్మిషన్ లేదని స్థానిక గిద్దలూరు పోలీస్ వారు 149 నోటీసులు ధర్నా శిబిరం దగ్గరకు వచ్చి అందరికీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకురాలు డి.స్వర్ణ, ఏ.మున్నా మాట్లాడుతూ ఎన్ని నోటీసులు ఇచ్చిన ప్రభుత్వం ఎంత భయభ్రాంతులకు గురిచేసిన సమ్మె కొనసాగుతుందని శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలలో అభద్ర భావం సృష్టించే పద్ధతిలో సమ్మెను ఇంకా ఉధృతం చేసే పద్ధతిలో ప్రభుత్వం ఎవరిస్తుందని అన్నారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు.

## జడ్పిటిసి వెంకటరెడ్డిని పరామర్శించిన బూచేపల్లి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరు జడ్పిటిసి మారం వెంకటరెడ్డి ఇటీవల కంటి సంబంధిత చికిత్స చేయించుకుని ఇంటిదగ్గర ఉన్నటువంటి మారం వెంకట్ రడ్డి దర్శి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్



బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మారం వెంకటరెడ్డి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోమని తెలిపారు. ముందుగా వైస్ ఎంపిపి ఐ.వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు బొకే అందజేసే శివప్రసాద్ రెడ్డికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తూము సుబ్బారెడ్డి, నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక





సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనిసోమరాజు పల్లి పంచాయతీ, పాకల పంచాయతీ పరిధిలోని క్రాంతి నగర్ నుండి 50 కుటుంబాలు ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమరాజు పల్లి పంచాయతీ ఆరవవార్డు నెంబర్ బంక కృష్ణ, ఎదురింటి నరేంద్ర, ఎస్కే షరీఫ్, ఎస్కే సుల్తాన్ బాషా, చోడ బత్తిన అశోక్, పాకల మల్లికార్జున్‌లతో పాటు క్రాంతి నగర్‌కు చెందిన వాయిల బాబు, వాయిల ఆంజనేయులు, ఎల్లగిరి హరి, ఈ రెండు గ్రామాలకు చెందిన 50 కుటుంబాలు ఆదివారం కొండేపి నియోజకవర్గ శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో జరిగిన అభివృద్ధి మొత్తం తెలుగుదేశం పార్టీలో జరిగిందని వారికి గుర్తు చేశారు. ఎస్టిలకు, మత్స్యకార కుటుంబాలకు పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలని వారికి సూచించారు. ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, నాయకులు నర్రా రాంబాబు, సుదర్శ ప్రసాద్, శీలం చంటి తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ స్ఫూర్తితో జనవరి 25న

## ఓటర్ల దినోత్సవాన్ని జరపాలి

### - దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనవరి 25న జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో నిర్వహించాలని దళిత హక్కుల




పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా, లింగ బేధం లేకుండా, ధనిక - పేద తారతమ్యం లేకుండా వయోజనులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కును కల్పించిన మహా న్నతుడు అంబేద్కర్ అన్నారు. స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ పాలనలో జమీందారులు భూస్వాములు విద్యావంతులైన కేవలం 15 శాతం మంది ప్రజలకే ఓటు హక్కు ఉండేది అన్నారు. రెండు సంవత్సరాలకు పైగా భారతదేశాన్ని పాలించిన బ్రిటీష్ రాణి విక్టోరియా మహారాణి మహిళ అయినందున ఆమెకు బ్రిటన్ లో ఓటు లేదన్నారు. పౌరసత్వపు ప్రాథమిక అంశాలలో ఓటు హక్కు ప్రధానమైనదన్నారు. ప్రపంచవ్యాప్తంగా చరిత్రలో ఎక్కువ భాగం, మహిళలు, జాతిపరమైన మైనారిటీలు మరియు ఆస్తి లేని పేద ప్రజలకు ఓటు హక్కు నిరాకరించారన్నారు. ఇవన్నీ చూసిన అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా భారతీయులందరికీ ఓటు హక్కు కల్పించాడన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఓటు ఇచ్చేందుకు మొదట గాంధీ, నెహ్రూ, పటేల్ ఇష్టపడలేదన్నారు. అంబేద్కర్ పట్టుబట్టి ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా, రాజ్యాంగాన్ని రాశాడు అన్నారు. అందుకే ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వచ్చిందన్నారు. జనవరి 25న ఓటర్ల దినోత్సవాన్ని ప్రచారం చేసే క్రమంలో అంబేద్కర్ చిత్రపటంతో కాకుండా, సినిమా యాక్టర్ల బొమ్మలతో ప్రచారం చేయటాన్ని నాగేంద్ర తప్పు పట్టారు. అంబేద్కర్ దళితుడు కాబట్టే, ఆయన ఫోటోలతో కాకుండా ప్రియదర్శి వంటి సాధారణ సినిమా నటుల ఫోటోతో ప్రచారం చేస్తున్నారన్నారు. సోఫాలో పడుకొని ఉన్న ప్రియదర్శి ఫోటోను ఎన్నికల సంఘం తన ప్రచారానికి వినియోగించుకోవడం సిగ్గుచేటు అన్నారు. జనవరి 25న ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు దండలు వేసి అనంతరమే కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు.

## చీమకుర్తిలో పోస్టు మాష్టర్లుకు ఘనసన్మానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పోస్టాఆఫీసులో గత 3 సంవత్సరాలుగా పోస్టు మాష్టరుగా పనిచేస్తున్న పి.కిరణ్‌బాబు బాపట్ల జిల్లా, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో పోస్టు మాష్టర్‌గా బదిలీ అయ్యారు. దీంతో ఆయనకు మరియు కొత్తగా వచ్చిన చీమకుర్తి పోస్టుమాష్టరు కె.రామారావును చీమకుర్తి పోస్టల్‌శాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు హెడ్‌పోస్టాఫీసు నుండి యు.వి.రమణ, వాసుబాబు, చెన్నయ్య మరియు చీమకుర్తి పోస్టాఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 28న ఆదివారం ఉదయం మద్దిపాడులోని కె.వి.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సమా వేశం జరుగు తుందని, పూర్వ విద్యార్థి రిమ్స్ మాజీ డైరెక్టర్ బందెల అంజయ్య అన్నారు. ఆదివారం ఉదయం మద్దిపాడులోని శ్రీ నట రాజ కళా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశములో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వచ్చే వారికి తగిన వసతులతో అన్ని ఏర్పాట్లు చేయుటకు పాఠశాల ఇంచార్జి హెడ్మాస్టర్ కోటిరెడ్డిని కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో జి.నరసింహారావు, రంగనాయకులు, సుబ్బరామిరెడ్డి, కె.సుబ్బారావు, ప్రభుదాసు, ఆదినారాయణ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



### గొర్రెలు,మేకల పెంపకందార్ల వృత్తి రక్షణ కోసం

## ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః గొర్రెలు, మేకల పెంపకందార్ల వృత్తి రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చీమకుర్తి పట్టణంలో ఆదివారం రెండో రోజు ఏపి గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గొర్రెలు,మేకల పెంపకందార్లకు అవగాహన తరగతులను నిర్వహించారు. తరగతులను సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు ప్రారంబించారు. ఈ తరగతులకు చీమకుర్తి మండల కార్యదర్శి తాళ్లూరి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు మాట్లాడుతూ మానవ సమాజానికి ఒక బలమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నార, వృత్తిలో సన్న,చిన్నకారు పేదరైతులు ఎక్కువగా ఉన్నారని, ఏ ప్రభుత్వం వచ్చినా వీరి అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉంటున్నాయన్నారు. వృత్తి అభివృద్ధి కోసం బడ్జెట్లో తగినంత నిధులు కేటాయించడం లేదని వీరి అభివృద్ధి కోసం వచ్చిన నిధులను కూడా ప్రభుత్వం వేరే అవసరాలకు వాడటం జరుగుతుందని, ఇది అన్యాయమన్నారు. అంతేకాకుండా ఎంతో కొంత ఉపయోగపడే పథకాలను రద్దు చేయడం జరుగుతుందన్నారు. అలాగే పెంపకందారుడు చనిపోతే ఎక్స్‌గ్రేషియా పథకం లేదని, సామాజికంగా దాడులు జరిగిన సందర్భంలో రక్షణ కోసం ఒక చట్టం కూడా లేకపోవటం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. మందులు, టీకాలు, నట్టల నివారణ మందుల కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించి సకాలంలో ఇచ్చే విధంగా చూడాలన్నారు. వేసవికాలంలో మేత, నీళ్లు సమస్యలు ఏర్పడుతున్నాయని, ప్రతి గ్రామంలో బోర్లు వేసి నీటితొట్లు కట్టించాలని, జిల్లాలో పశువుల మేత భూములను అక్రమార్కులు నుండి కాపాడాలని, ఫారెస్టులో మేపుకోవటానికి అవకాశం కల్పించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి కాపరికి పెన్షను సౌకర్యం కల్పించాలని, వర్షాల్లో తడవకుండా షెడ్లు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం వినిపించుకోకుంటే పెంపకందారులు ఐక్యమై ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావటానికి జరిగేపోటారానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మాబు, జిల్లా కమిటీ నాయకులు కందే బాలక్రిష్ణ, బి.శివయ్య, ఎన్.గంగరాజు, కొండరాజ్ జయరాం, రావులపల్లి రామాంజనేయులు, జనార్ధన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకొల్లు మండల తెలుగుదేశంపార్టీ మైనారిటీ సెల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా షేక్ బాబర్ బాషా షేక్ బాజీ



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఇంకొల్లుకు చెందిన షేక్ బాబర్ బాషా , షేక్ బాజీలు నియమితులయ్యారు. ఈ మేరకు నూతన కమిటీని తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆమోదించారని ఇంకొల్లు మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉపాధ్య క్షులుగా ఇంకొల్లుకు చెందిన షేక్ వలి, ఇడుపులపాడుకు చెందిన షేక్ మహబూబ్ సుభాని, కార్యనిర్వాహకకార్యదర్శులుగా ఇంకొల్లుకు చెందిన సయ్యద్ కీదరవలి, షేక్ సూరజ్, షేక్ ఖాసిం, కార్యదర్శులుగా పావులూరు కు చెందిన షేక్ సుభాని, నాగండ్లకు చెందిన షేక్ మోదిన్, కొణికి టీడీ చెందిన షేక్ కరీముల్లా, కార్యవర్గ సభ్యులుగా కొణికి చెందిన సయ్యద్ కరీముల్లా, ఇంకొల్లు కు చెందిన పటాన్ బాజీ మహమ్మద్ ఇసుబ్, షేక్ కలేషా లు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు.

## పురంధేశ్వరిని కలసిన బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణం గుండా నంద్యాల పర్యటన ముగించుకొని వెళుతున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పురంధేశ్వరిని స్థానిక టీ టైమ్‌లో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షుడు ఎం.రమణ కలిశారు. కలిసిన వారిలో పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె ఖాదర్ వలీ గుమ్మా రాముడు, పిడతల రమేష్ కుమార్ రెడ్డి, దూదేకుల బాదుల్లా మొదలగువారు ఉన్నారు.

# వైసీపీ ప్రభుత్వం ఇంటికెళ్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**ఉద్యోగులను, నిరుద్యోగులను మోసం చేసిన జగన్**

**మీడియాతో టీడీపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ**



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైసిపి ప్రభుత్వం ఇంటికి వెళ్లేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, చంద్ర బాబు ప్రభుత్వం ఏర్పాటుతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. ఆదివారం స్థానిక ప్రకాశం జిల్లా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూకసాని మాట్లాడుతూ ఐదేళ్లలో ఆదాయం పెరగలేదని, రాష్ట్రం అప్పులపాలు ఐపోయిందని, నిరుద్యోగు లకు ఉద్యోగాలు రాలేదు అని నూకసాని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక బాదుడే బాదుడుతో పన్నులు, నిత్యావసర వస్తువుల ధరలు పెంచుకుంటూ పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. సంక్రాంతి కానుక, క్రిస్ మస్ గిఫ్ట్, రంజాన్ తోఫాలు ఏమయ్యాయని నూకసాని ప్రశ్నించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్న పుడు నాణ్యమైన మద్యం సరఫరా చేశామని, ఇప్పుడు అధిక ధరలకు పిచ్చి మందు అమ్ముతూ ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారని నూక సాని విమర్శించారు. పంట కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని, రైతులు ఉపాధి కోసం బయట ఊళ్లకు వెళ్లి బతకాల్సి వస్తుందని నూకసాని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో నష్టపోయింది. బడుగు, బలహీనవర్గాలే, వైసీపీ నేతల వేధింపులతో ఎస్సీలు ఆత్మహత్య చేసుకున్నారని నూకసాని విచారం వ్యక్తం చేశారు. 29మంది దళిత ఎమ్మెల్యేలను బదిలీ చేశారని నూకసాని విమ ర్శించారు. విలువలు లేని వ్యక్తులు రాజకీయా లకు అనర్హులని,నీతి, నిజాయతీతో రాజకీ యాలు చేసే వ్యక్తులు కావాలని నూకసాని అన్నారు. టీడీపీ వస్తే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాని నూకసాని స్పష్టం చేశారు. 80 రోజులపాటు రాష్ట్ర భవిష్యత్తు కోసం యువత పనిచేయాలని, ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీరు అందిస్తామని, సంపద సృష్టించే మార్గం చూపించే బాధ్యత టీడీపీదేనని నూకసాని స్పష్టం చేశారు. జగన్ అమరావతి రాజధానిని మోసం చేసి, 3 రాజధానుల పేరుతో 3ముక్కలాట ఆడుతున్నారని నూకసాని విమ ర్శించారు. రాష్ట్రంలో ఇసుక, మట్టి దోపిడీ చేస్తున్నారు, వైసీపీ పాలనలో గ్రానైట్స్ పరిశ్రమ యజమానులు కప్పం కట్టాల్సిందేనని నూకసాని విమర్శించారు. బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రజలకు సామాజిక న్యాయం చేశానని జగన్ చెప్పున్నారని, జీ.ఓ నంబర్ 3ని ఎందుకు రద్దు చేశారో జగన్ సమాధానం చెప్పాలని నూకసాని డిమాండ్ చేశారు. తల్లికి వందనం ద్వారా టీడీపీ, జనసేన ప్రభుత్వం కుటుంబం లోని పాఠశాలకు పంపుతున్న ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15,000 ఇస్తుందని, దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళల కు ఉచిత ప్రయాణం, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేంత వరకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు ఇచ్చే బాధ్యత టీడీపీ తీసు కుంటుందని నూకసాని టీడీపీ హామీలను తెలిపారు. బీసీలకు ఏటా రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తామని, జగన్ వచ్చాక బీసీలకు రూపాయి ఖర్చు పెట్టారా? అని నూకసాని సూటిగా ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు డాక్టర్ నూకసాని బాలాజీ విజ్ఞప్తి చేశారు. ఈపత్రికా సమావేశ కార్యక్రమంలో జిల్లా మీడియా కోఆర్డినేటర్ బెజవాడ మురళీకృష్ణ పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధి తెదేపార్టీతోనే :ఎమ్మెల్యే స్వామి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మత్స్యకార గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీలోనే జరిగిందని కొండెపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీకార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని పాకల పంచాయతీ పల్లిపాలెంలో జరిగింది. ముందుగా ఆయన పల్లిపాలెంలోని జ్వాలాముఖి అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల పిల్లల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడంతో పాటు, మత్స్యకారులకు సబ్సిడీ ద్వారా వలలు, బోట్లు, డీజిల్, ఐస్ బాక్సులతోపాటు మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు టీవీఎస్ ద్విచక్ర వాహ నాలను కూడా తెలుగుదేశం ప్రభుత్వం అందించింది అన్నారు. మత్స్య కారు లకు అవసరమైన పనిముట్లు కూడా ఆదరణ పథకం ద్వారా అందించామ న్నారు. మత్స్యకార గ్రామాల్లో తుఫాన్ ప్రభావాల నుండి తట్టుకునే విధంగా తుఫాన్ షెల్టర్ల నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వంలోనే తెలియజేశారు. వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు 4000 రూపాయల మృతి అందించి తెలుగుదేశం ప్రభుత్వం వారిని ఆదుకుంద న్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో ఆక్వా ఎగుమతుల్లో దేశం ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. కుటుంబంలో నలుగురు వేటకు వెళ తుంటే ఒక్కరికి మాత్రమే భరోసా కల్పించి గంగపుత్రుల పొట్టలు కొట్టిన ఘనత వైసీపీ ప్రభుత్వాని దేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 217ను తీసుకువచ్చిన ప్రభుత్వం మత్స్యకారుల ఆధీనంలో ఉండే చెరువులను లాక్కున్నారని గుర్తు చేశారు. జీవో నెంబర్ 30ని తీసుకువచ్చి మత్స్యకారులకు వచ్చే సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాకుండా సబ్సిడీ లను పూర్తిగా ఎత్తివేసారన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉన్న బీసీల 34 శాతం రిజర్వేషన్లను జగన్మోహన్ రెడ్డి అసమర్థత వలన 24 శాతానికి తగ్గించారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కచ్చితంగా అధికారంలోనికి వస్తుందని, మత్స్యకార గ్రామాలను పూర్తిస్థాయి లో అభివృద్ధి చేయడమే కాకుండా సంక్షేమ పథకాలు పూర్తిస్థాయి లో అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులువేల్పుల సింగయ్య,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొనపరెడ్డి సుబ్బారావు, నాయకులు మించల బ్రహ్మయ్య, సన్నిబోయిన మాలకొండయ్య, పాకల గ్రామ సర్పంచ్ సైకం చంద్రశేఖర్, శీలం చంటి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





ఈరోజు ఒంగోలు నగరంలోని మస్తాన్ దర్గాలో గంధం మహోత్సవం సందర్భంగా దువ్వా కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు. ఈ కార్యక్రమంలో కొఠారి నాగేశ్వరావు, షైక్ కపిల్ బాషా ఆంబురు శీను, షైక్ హజీమునిషా, బండారు మదన్, షైక్ నాయబ్, మత పెద్దలు పాల్గొన్నారు.

# మండల పార్టీ నేతలతో గొట్టిపాటి సమీక్షా సమావేశం



మార్టూరు, మేజర్‌న్యూస్: జొన్నతాళి క్యాంపు కార్యాలయంలో బల్లికురవ మండలంలోని కొణిదెన గ్రామ బూత్ ఏజెంట్ లు, పేజినేస్తం సభ్యులు, ముఖ్య నేతలతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ నమోదు ఈనెల ఆఖరికి పూర్తి చేయాలని,ఓటరు జాబితా పట్ల అప్రమత్తంగా ఉంటూ, గ్రామ నేతలంతా రోజుకు ఒక వార్డు చొప్పున ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫేస్టో కరపత్రాలను అందించి ప్రజలకు వివరించేలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని, అందరి భవిష్యత్తు కోసం వైసీపిని ఇంటికి సాగనంపి రాష్ట్రానికి, తెలుగుదేశం - జనసేన పార్టీల స్వర్ణయుగం తీసుకు వద్దామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నేతలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కొరిశపాడు మండలం ప్రాసంగులపాడు గ్రామంలో "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు.



## బాలినేనిని కలిసిన అన్నా రాంబాబు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్‌లో పెద్దలు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని వారి నివాసంలో గిద్దలూరు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

2024 జరుగు సాధారణ ఎన్నికల్లో గిద్దలూరు నుండి అన్నా వెంకట రాంబాబును ఎమ్మెల్యే అభ్యర్థిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి సీటు ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.